అనుదినం... జనస్వరం
ఉమ్మడి కరీంనగర్ జిల్లా
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



04 పేజీలు | మంగళవారం 30 మే 2023 | www.navatelangana.com



తండ్రి బాటలో

తనయుడు

రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన దుద్దిల్ల శ్రీధర్ బాబు

మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు కుమారుడు శ్రీధర్ బాబు నియోజక వర్గ ప్రజలకు తెలిసిన వ్యక్తిగా తన ప్రస్థానం కొనసాగిస్తున్నారు. సౌమ్యుడు, వివాద రహితుడుగా కాంగ్రెస్ పార్టీలో మంచి పేరుంది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర, తండ్రి నుంచి వారసత్వం అందుకొని తండ్రి బాటలోనే నడిచి ఆ విలువలను పాటించి, ఆ పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన తనయునిగా కీర్తి గడించిన శ్రీధర్ బాబు రాజకీయ ప్రస్థానంపై నవ తెలంగాణ ప్రత్యేక కథనం....

నవతెలంగాణ-మంథని:

దుద్దిల్ల శ్రీధర్ బాబు 1969 మే 30న జన్మించారు. ప్రముఖ కాంగ్రెస్ నేత, శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు-జయమ్మల మూడవ కుమారునిగా జన్మించారు. శ్రీధర్ బాబుకు ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. తల్లి జయమ్మ అంటే శ్రీధర్ బాబుకు ఎనలేని ప్రేమ, ఆప్యాయత. శ్రీధర్ బాబు ఢిల్లీ విశ్వవిద్యాలయంలో అభ్యసించారు. 1998లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాద వృత్తిని చేపట్టారు. 1999లో నక్సలైట్ల చేతిలో తండ్రి హత్య జరగడంతో ఆయన రాజకీయ వారసునిగా రాజకీయాల్లో అడుగుపెట్టి కొనసాగుతున్నారు. తెలంగాణ కేడర్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి శైలజ రామయ్యంను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. శ్రీధర్ బాబు 1999 శాసనసభ ఎన్నికల్లో మంథని నియోజక వర్గానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఘన విజయం సాధించాడు. అతను తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీకి చెందిన చంద్రుపట్ల రామ్ రెడ్డిని 15 వేల ఓట్ల తేడాతో ఓడించాడు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 2003 లో తన పాదయాత్ర చేపట్టే సమయానికి శ్రీధర్ బాబు కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. 2004లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మంథని అసెంబ్లీ నియోజకవర్గం

2లో











మొదటిపేజీ తరువాయి...

నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీధర్ బాబు తన సమీప ప్రత్యర్థి అయిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమారపు సత్యనారాయణపై 42.560 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. 12వ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో ఆయన ప్రభుత్వ విప్‌గా కొనసాగారు. అతను 2009 అసెంబ్లీ ఎన్నికల్లో పూర్వ ప్రజారాజ్యం పార్టీకి చెందిన పుట్ట మధూకర్‌ను13 వేల ఓట్ల తేడాతో ఓడించాడు. కరీంనగర్ జిల్లా నుండి 2009లో తిరిగి ఎన్నికైన ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు. 2018లో ప్రతిపక్ష పార్టీలను గందరగోళానికి గురి చేసి, పదవి కాలానికి ఎనిమిది నెలల ముందు అసెంబ్లీని రద్దు చేసి తెలంగాణ సీఎం కేసీఆర్ 2018 సెప్టెంబర్‌లో ముందస్తు ఎన్నికలకు పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్లతో గెలిచిన 19 మంది ఎమ్మెల్యేల్లో శ్రీధర్ బాబు ఒకరు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వెనకుండి పోరాడిన వారిలో ఒకరు శ్రీధర్ బాబు. 2014 అసెంబ్లీ ఎన్నికలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా వ్యవహరించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో శ్రీధర్ బాబు ఓడిపోయారు. అయినా మొక్కవోని ధైర్యంతో మంథని నియోజక వర్గాన్ని చుట్టుముట్టి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేశారు. 2019 ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించారు. ఏఐసీసీ కార్యదర్శిగా, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో సౌమ్యుడుగా కొనసాగుతున్నారు. నక్సల్స్ ప్రభావిత గ్రామాలకు కేంద్రం నిధుల నుండి వచ్చే నిధులను ఈ ప్రాంత గ్రామాలకు ఖర్చు చేశారు. తన తండ్రి రాజకీయ వారసత్వ లక్షణాలను పునికి పుచ్చుకొని, ముందడుగు వేసి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు.

కర్ణాటక సక్సెస్‌పై ప్రశంసలు....

కర్ణాటక కాంగ్రెస్ గెలుపులో మంథని ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి దుద్దిల్ల శ్రీధర్ బాబు సక్సెస్‌పై ఢిల్లీ అధిష్టానంతో పాటు కర్ణాటక కాంగ్రెస్ అధిష్టానం, ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులు ప్రశంసల జల్లులు కురిపించారు. కర్ణాటక కాంగ్రెస్ ఎన్నికల్లో శ్రీధర్ బాబు ఏఐసీసీ ఇంచార్జి హోదాలో పార్టీని ముందుకు నడపడంలో ప్రధాన పాత్ర పోషించి.. విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉద్దండ నాయకులైన మల్లికార్జున్ కార్గే, సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లాంటి సొంత రాష్ట్రంలో ఈ ముగ్గురి టీంలను కలుపుకొని వెళ్తూ పార్టీ విజయానికి నాంది పలికారు. ఈ నేపథ్యంలో కచ్చితంగా ఇవే ఫలితాలు రేపు తెలంగాణలో ఉండబోతున్నాయని శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అంటూ విమర్శించే ప్రతిపక్ష పార్టీల నాయకుల నోళ్లన్నీ మూతపడేలా కాంగ్రెస్ కర్ణాటక ఫలితాలు సాధించడంలో తన పాత్రకు నూటికి నూరు పాళ్లు న్యాయం చేశాడని ఆ పార్టీలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

సామాజిక సేవా సంకల్పమే లక్ష్యంగా

సివిల్ సొసైటీ ఫోరం ఆవిర్భావం

నవతెలంగాణ-గోదావరిఖని:

సామాజిక సేవ సంకల్పమే లక్ష్యంగా రామగుండం నగరంలోని పలు రంగాలకు చెందిన 70 మంది ప్రముఖులతో సివిల్ సొసైటీ ఫోరం ఆవిర్భావం జరిగింది. ఆదివారం రాత్రి గోదావరిఖని రెడ్డి భవన్‌లో ప్రథమ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ ఫోరం ద్వారా సమాజ హిత చేపడుతామన్నారు. పరస్పర సహకారంతో కష్టాల్లో, బాధల్లో ఉన్న వారికి అపన్న హస్తం అందించటానికి ముందుంటామన్నారు. ఈ సందర్భంగా సివిల్ సోసైటీ ఫోరంకు రెండు సంవత్సరాలకు నూతన కార్యవర్గం ఎంపికయ్యింది. గౌరవ అధ్యక్షులుగా బల్మూరి అమరేందర్ రావు, అధ్యక్షుడిగా మల్లావర్జుల వంశీ విద్యానంద్, ఉపాధ్యక్షులుగా ముచ్చకుర్తి చంద్ర మౌళీ, బాలసాని స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తూముల ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శులుగా ముడుతనపెల్లి సారయ్య, కంకణాల ముకుంద రెడ్డి, కోశాధికారిగా లక్కం బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పొన్నం విజయ కుమార్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా జేవి.రాజు, నామిని శ్రీనివాస్, బల్ల శివ కుమార్, చెన్నూరి మురళీ, మాచిని మహేందర్ గౌడ్, సలహాదారులుగా నడిపెల్లి మురళీధర్ రావు, డాక్టర్ నిరంజన్, గాజుల రాజమల్లు, మల్లావర్జుల విజయానంద్, న్యాయ సలహదారులుగా మేడ చక్రపాణిత, పబ్లిసిటీ సెక్రటరీగా దయానంద్ గాంధీ, సమన్వయ కర్తగా తోట వేణు ఎన్నికయ్యారు.



సివిల్ సొసైటీ ఫోరం కమిటీ

సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

నవతెలంగాణ-గోదావరిఖని:

పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్గాం, పాలకుర్తి మండలాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా 85 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, అంతర్గం జడ్పిటిసి ఆముల నారాయణ, పాలకుర్తి ఎంపీపీ వ్యాల అనసూయరాం రెడ్డి, పెద్దంపేట ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి, సర్పంచులు వెంకటేష్, ధర్మాజీ కష్ణ, గుమ్ముల రవీందర్, బండారి ప్రవీణ్, తుంగపిండి సతీష్, 14 డివిజన్ కార్పొరేటర్ నీలం పద్మా గణేష్, నాయకులు ఇంజపురి నవీన్, తిరుపతి నాయక్, కొల్లూరి సతీష్, గుండా రవీందర్ తదితరులున్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

రోడ్డు విస్తరణ పనులను అడ్డుకున్న ప్రజలు

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల వెడల్పు విస్తరణ కార్యక్రమంలో భాగంగా టౌన్ ప్లానింగ్ అధికారులు తమ సిబ్బందితో సోమవారం 11వ డివిజన్ సింగరేణి ఏరియా హాస్పిటల్ ముందు సంజయ్ నగర్ బస్తీలోకి వచ్చారు. 50 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేస్తుండగా స్థానిక కార్పొరేటర్ పెద్దేల్లి తేజస్వి ప్రకాష్ నేతృత్వంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, స్థానిక ప్రజల ఇళ్లకు నష్టం కలగకుండా 40 ఫీట్లు రోడ్డుకు విస్తరణ పనులు చేయాలని, దానికి ప్రజలందరూ సహకరిస్తారని, మేయర్‌తో మాట్లాడి పనులు నిలిపివేయించారు. ఇక్కడ ప్రజల స్థితిగతులను పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చకుండా 40 ఫీట్లతో రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు న్యాయం చేయాలని మేయర్, కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో డివిజన్ ప్రజలు కలవల కొమరయ్య, బొడ్డు రాజేశం, ఈగ సంపత్, భూపాల దుర్గయ్య, కలవల రాఘవులు, శనివారపు రవికిరణ్ తదితరులున్నారు.



రోడ్డు విస్తరణ పనులను అడ్డుకుంటున్న డివిజన్ ప్రజలు

'గోపా' సన్నాహక సమావేశం

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:

పెద్దపల్లి జిల్లా కేంద్రం శాంతినగర్‌లోని మానస గంగోత్రి హాల్‌లో పెద్దపల్లి జిల్లా గోపా సీనియర్ సభ్యుల ఆధ్వర్యంలో బాలసాని వెంకటేశం గౌడ్ అధ్యక్షతన గోపా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని శ్రీనివాస్ గౌడ్, గోపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చెట్లపల్లి రాజానరేందర్ గౌడ్, గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తిని సత్యనారాయణ గౌడ్ హాజరై గోపా ఉద్దేశాలు, లక్ష్యాలు, ఆశయాలపై ప్రసంగించారు. గోపా బలోపేతానికి సభ్యత్వ నమోదు నిర్విరామంగా చేపట్టాలని, ప్రతి మండలంలో గోపా కమిటీలు ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గోపా నాయకులు బుర్ర జగదీశ్వర్ గౌడ్, మాచర్ల కిషోర్ గౌడ్, జిల్లా గోపా సీనియర్ నాయకులు ఎరుకల సత్యనారాయణ గౌడ్, మోత్కూరి నారాయణ గౌడ్ పంజాల రాజమౌళి గౌడ్, వేగోళం సత్యనారాయణ గౌడ్ ఏరుకొండ సతీష్ గౌడ్, కోట సమ్మయ్య గౌడ్ తదితరలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోపా నాయకులు

49వ కంటి వెలుగు ముగింపు

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం సోమవారంతో ముగిసింది. కంటి సమస్యలతో బాధ పడుతున్న ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. అదే విధంగా ఆపరేషన్స్ అవసరమున్న వారిని ఆసుపత్రికి రిఫర్ చేశారు. కంటి వెలుగు ద్వారా వైద్య సేవలు అందించిన వైద్యులకు ఈ సందర్భంగా కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కృపాబాయి, కంటి వెలుగు టీం ఉన్నారు.





ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సాగునీటి దినోత్సవం వేడుకలు

- ఈఎన్సీ బి.శంకర్

నవతెలంగాణ-తిమ్మాపూర్

మండలం ఎల్ఎండీ కాలనీలోని ఇ.ఎన్.సి కార్యాలయంలో సోమవారం ఇఎన్సీ బి. శంకర్ మీడియా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఆదేశానుసారం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుండి 22 వరకు 21 రోజుల పాటు ఘనంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల సమన్వ యంతో దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దశాబ్దిఉత్సవాల్లో ప్రత్యేకంగా సాగునీటి దినోత్సవ వేడుకలు జూన్ 7,8వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సాగునీటి దినోత్సవ వేడుకల్లో భాగం గా చెరువుల పండుగ, సాంస్కృతిక హేళ, కట్టలపై భోజనాలు వంటి కార్యక్రమాలను అన్ని గ్రామాల్లోని ప్రధాన రిజర్వాయర్లు, చెరువుల వద్ద స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి సాగునీటి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సాగునీటి దినోత్సవ వేడుకల్లో ఇరిగేషన్ శాఖలోని సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయా లని సూచించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ లు సుమతిదేవి, శివకుమార్, డిప్యూటీ సిఈ రాధాకృష్ణ, ఈఈ జగన్, డీఈలు కృష్ణ ప్రసాద్, గోపాలకృష్ణ, ఎం.ఎస్ లక్ష్మణ్ ఎన్టిపిఏ, ఈఈలు నాగభూషణం రావు, కే.నారాయ ణ, డి.ఇ.ఇ లు ఏ. సురేష్, ఏ. అంజయ్య, డి రాజేందర్, కరుణ శ్రీ లతో పాటు అనేక మంది టెక్నికల్, నాన్-టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

నవతెలంగాణ-సైదాపూర్

మండలం దుద్దెనపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సోమవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, స్థానిక సర్పంచి యుగంధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చంద శ్రీనివాస్, కాయిత రాములు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమరపు రాజయ్య, ఉప సర్పంచ్ హరీష్, బొమ్మకల్ ఎంపిటిసి ఇందిరా సుధీర్, నాయకులు రావిశెట్టి చంద్రయ్య, ఫోలు ప్రవీణ్ కూతురు విద్యాన్ రెడ్డి ముత్యాల వీరారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలి

- ఏండేండ్ల తరువాత తల్లితండ్రుల వద్దకు చేరిన అక్ష
- అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ -కరీంనగర్

ఆధ్రప్రదేశ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సకినేటి మండలం అంతర్వేదిలో 2016లో కనిపించకుండా పోయిన అక్ష జిల్లా అధికారుల కృషితో తల్లితండ్రులు డోక్ర, రవికుమార్‌ల వద్దకు చేరుకోగా పాపతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ బాగా చదువుకొని మంచిస్థానానికి చేరుకోవలని సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ అధికారులు పాపను తల్లితండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా పాప తప్పిపోయిన వివరాల గురించి అధికారుల ద్వారా వాకబు చేశారు. పాపతో మాట్లాడుతూ, పేరు వివరాలను గురించి అడిగి తెలుసుకుని, బాగా చదువుకొని మంచిస్థానానికి చేరుకోవాలని ఆశీర్వదించారు. పాప అక్షకు చాక్లెట్లు, పెన్ను, పుస్తకాన్ని బహుకరించారు. పాపను తల్లితండ్రుల వద్దకు చేర్చడంలో కృషిచేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సంధ్య రాణి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, సభ్యులు రెండ్ల కళింగ శేఖర్, రాధ, అర్చన, విజయ్, డీసీపీఓ శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంపత్, ఐసీపీస్ సోషల్ వర్కర్ రమేష్ చైల్డ్ హెల్ప్ లైన్ టీ మెంబెర్ కుమార్, పాప తల్లి డోక్ర, తండ్రి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ భవనంలో రాజదండం ఏర్పాటు దేనికి సంకేతం

- రాజదండం ఏర్పాటు రాజ్యాంగ ఉల్లంఘనే..
- ప్రజా మిత్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



మాట్లాడుతున్న ప్రజామిత్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్

నవతెలంగాణ- కరీంనగర్

నూతన పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన రాజదండం దేనికి సంకేతం అని ప్రజా మిత్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. కరీంనగర్ పట్టణంలోని స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజదండం ఏర్పాటు రాజ్యాంగ ఉల్లంఘన కిందికే వస్తుందని ఆయన మండిపడ్డారు. అలహాబాద్ మ్యూజియంలో ఉండే రాజదండం పార్లమెంట్ హాల్లో ఎందుకు అని ప్రశ్నించారు. 1757 నుంచి 1857 వరకు ఈస్టిండియా కంపెనీ చేతిలో అధికారం ఉందన్నారు. 1858 నుంచి 1947 వరకు బ్రిటిష్ ఇండియా కొనసాగిందన్నారు. 1947 ఆగస్టు 14న రాజ దండాన్ని అప్పటి బ్రిటిష్ పాలకులు నెహ్రూకు అందించారని చరిత్ర చెబుతుందన్నారు. భారతదేశం సార్వభౌమ అధికారం ప్రకటించిన తర్వాత రాచరిక గుర్తులకు ఎలాంటి ప్రాధాన్యత ఉండద న్నారు. స్వాతంత్రం ఇచ్చే సమయంలో వైస్రాయ్ అధికారంలో ఉన్నాడని తెలిపారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1949 నవంబర్‌లో రాజ్యాంగాన్ని సమర్పించడం జరిగిందన్నారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు. భారతదేశానికి ఒక రాజ్యాంగం ఒక ప్రజాస్వామిక పరిపాలన వచ్చినప్పుడు ఇప్పుడు మళ్లీ బిజెపి ప్రభుత్వం రాజదండంను మ్యూజియంలో నుంచి తీసుకోవచ్చి నూతన పార్లమెంట్ హాల్లో పెట్టడం అంటే రాజ్యాంగాన్ని ఉల్లంకించడమే అవుతుం దన్నారు. రాజకీయ విశ్లేషకులు, సుప్రీంకోర్టు హైకోర్టు మాజీ జడ్జీలు, ఇతర రంగాల ప్రముఖులు దీనిపై ఆలోచించాలని అన్నారు. రాజదండం ఏర్పాటు అంటే మళ్ళీ బ్రిటిష్, రాచరిక పాలనను గుర్తు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం మళ్లీ ప్రజాస్వామ్యం నుంచి రాచరికం వైపు మళ్లీ ఇస్తారని ప్రశ్నించారు. అవసరమైతే పార్లమెంట్ భవనములో మ్యూజియం ఏర్పాటు చేసి దానిలో ఈ రాజదండాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విలేకరుల సమావేశంలో నాయకులు బోయినపల్లి చంద్రయ్య, చిగిరి శ్రీధర్, పులిపాక శ్రీనివాస్ చిగిరి వేణు, నేరెళ్ల సతీష్‌లు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు కృతజ్ఞతగా భారీ బహిరంగ సభ

- సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం హర్షనీయం
- మే 28 దేశానికి చీకటీ రోజు
- పార్లమెంట్ భవన ప్రారంభం రాష్ట్రపతి చేయించకపోవడం దర్మార్గం
- ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జెల కాంతం

నవతెలంగాణ-కరీంనగర్

ముఖ్య మంత్రి కేసీఆర్ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు , దేశంలో అతి పెద్ద అంబేద్కర్ విగ్రహన్ని రాజదాని నడిబోడ్డన ఏర్పాటు చేయడాన్ని దేశం యావత్తు హర్షిస్తుందని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. సోమవారం నగరంలోని శ్వేత హటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహం పెట్టినందుకు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న నేపద్యంలో సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతగా ఆగస్టు 29న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగా సభను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్‌కు అండంగా ఉంటామని చెప్పడానికే ఈ బహిరంగా సభ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అలాగే పార్లమెంట్ నూతన భవన ప్రారంభత్సవాన్ని రాష్ట్రపతి చేయించక పోవడం దుర్మార్గం అన్నారు. దేశప్రజల దృష్టిలో గిరిజన మహిళకు రాష్ట్రపతి పదవి ఇచ్చి గొప్పగా చెప్పుకున్న బీజేపి ప్రభుత్వం , దేశ సాంప్రదాయ ప్రకారం ఒక రాష్ట్రపతితో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభోత్సవం చేయించకపోవడంతో అణగారిని వర్గాలపై బీజేపికి ఉన్న కపట ప్రేమ తేట తెల్లమైందని విమర్శించారు. ఇది ముమ్మూటికి రాష్ట్రపతిని అవమా నించినట్టునని ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు వినాయక్ దామ్డోర్ సావర్కర్ బ్రిటీష్ వారికి ఏజెంట్‌గా పని చేశారని . దేశానికి స్వాతంత్ర్యం రాకుడదని కం కణం కట్టుకుని పనిచేసిన వ్యక్తి జన్మదినాన్ని పుర స్కరించుకోని పార్లమెంట్ భవన ఎందుకు ప్రారం భించారో ప్రజలకు చెప్పలన్నారు. జూన్ 8 నుంచి ఆగస్టు 29 వరకు పలు జిల్లాలో సన్నద్ధ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజల పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసి కేసీఆర్‌కు అండంగా ఉన్నామని నిరూపించాలన్నారు. ఈ సమావేశంలో పేట బాస్కర్, బొంకూరి సురేందం సన్ని, గజ్జెల ఆనంద్‌రావు, సుద్దాల లక్ష్మణ్, కొండ్రి సంపత్, కుక్క చంద్రమౌళి, కళ్లెపెల్లి శంకర్, సముద్రాల అజయ్ , మీసల సాయిలు, శ్రీనివాస్, భారతి పాల్గొన్నారు.

ధర్మపురిలో చిన్నారిపై కుక్కల దాడి

నవతెలంగాణ- ధర్మపురి

పట్టణంలో నెల రోజుల క్రితం ఓ చిన్నారిపై జరిగిన కుక్కల దాడి ఘటన మరిచి పోకముందే సోమవారం ఐశ్వర్య అనే మరో చిన్నారిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చిన్నారులపై వరుసగా కుక్కలు దాడులు చేస్తున్నా.. అధికారులు, నేతలు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధర్మపురి పట్టణంలోని గోపికృష్ణ థియేటర్ వెనకాల ఉన్న ఎస్సీ కాలనీకి చెందిన బొల్లారపు అనూష, అనిల్ కూతురు ఐశ్వర్య (4)పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఎండ వేడిమి తగ్గిన వెంటనే చిన్నారి ఇంటి నుంచి బయటకు వచ్చి గేటు ముందే ఆడుకుంటుంది. ఈ క్రమంలో చిన్నారిపై అకస్మాత్తుగా కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చిన్నారి ఏడుపు విని తక్షణమే ఇంటి నుంచి బయటకు వచ్చిన తల్లిదండ్రులు కుక్కలను తరిమేశారు. దీంతో చిన్నారి ప్రాణాలతో బయటపడింది. స్థానిక ఆసుపత్రిలో చిన్నారికి చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనలో చిన్నారి తల్లిదండ్రులు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. హైదరాబాదులోని అంబర్ పేటలో జరిగిన ఘటనే పునరావృతమయ్యేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మపురి వీధుల్లో ఎక్కడ చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల భయంతో పిల్లల్ని నమ్మి బయటకు పంపించలేక పోతున్నామని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వైభవోపేతంగా దశాబ్ది వేడుకల నిర్వహణ

పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

నవతెలంగాణ-పెద్దపల్లి:
పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ వైభవ్ గైక్వాడ్‌తో కలిసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ, జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర దశాబ్ది వేడుకలలో మన ప్రగతి చాటేలా విధంగా ఘనంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 2న ఉదయం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతి వివరించేలా పకడ్బందీగా దశాబ్ది వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీఈవో మాధవి, డీఆర్‌డీఓ శ్రీధర్, ఉపాధి అధికారి వై.సంపత్ రావు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

2వ ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లాలో 2వ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. ఆదివారం రాత్రి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తహసీల్దార్లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2వ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి వెంకట మాధవ్ రావు, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కె.వీరబ్రహ్మ చారీ, తహసీల్దార్లు, ఎన్నికల డి.టి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నవతెలంగాణ - కరీంనగర్ : అనుమతి లేని ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ అనుమతి లేకుండా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య పాఠశాలలు అడ్మిషన్లు చేస్తూ పాఠశాలలో నడిపిస్తున్నారని అన్నారు. కరీంనగర్ నగరంలో సిద్ధార్థ, సెయింట్ జార్జ్, ప్యారడైజ్ పాఠశాలలో అనుమతి లేకుండా ప్రారంభం చేసి అడ్మిషన్ చేస్తున్నారని వారిపైన ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారికి వినతి పత్రం ఇచ్చి ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు తిప్పరపు రోహిత్, సందేశ్ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

డివిజన్లలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు

బావి తరాల కోసం గొప్ప నగరంగా తీర్చిదిద్దేందుకు పనిచేస్తున్నా

పౌర సరఫరాలు, బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9 సంవత్సరాల్లో సాధించిన ప్రగతిని, అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు చాటి చెప్పేలా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పౌర సరఫరాలు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు అధ్యక్షతన సోమవారం పాలవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ 2 నుండి 22 వరకు 20 రోజుల పాటు నగరవ్యాప్తంగా చేపట్టబోయే రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలపై కార్పొరేటర్లకు సలహాలు, సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ప్రజలను భాగస్వాములను చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలను వైభవంగా జరపాలన్నారు. రోజు వారి కార్యక్రమాలను నగర వ్యాప్తంగా నిర్వహించి ప్రభుత్వ ప్రగతి, సంక్షేమాన్ని ప్రజలకు చాటి చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో 9 సంవత్సరాల్లో కరీంనగర్ నగర రూపురేఖలు మారాయన్నారు. నగర వ్యాప్తంగా ప్రజలకు బావి తరాల కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేశామని,. ముఖ్యమంత్రి సహకారంతో మొదటి సారిగా నగర అభివృద్ధి కోసం సీఎం అస్యూరెన్స్ పేరుతో రూ.350 కోట్ల ప్రత్యేక నిధులు తెచ్చి అందమైన నగరంగా తీర్చిదిద్దామన్నారు. అందంగా విస్తరించిన రోడ్లు, చక్కటి డ్రైనేజీలు, పాదాచారులకు ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదం కోసం పార్కులు, ప్రజలకు ప్రతి రోజు మంచి నీరుతో పాటు ఇలాంటి ఎన్నో సౌకర్యాలు సమకూర్చినట్టు తెలిపారు. కరీంనగర్ నగర అభివద్ధి కోసం 132 కోట్ల నిధులు తెచ్చామని, వాటికి అడిషనల్ సాంక్షన్ కూడా ఇచ్చారన్నారు. టెండర్లు పిలిచి జూన్ ఎండింగ్‌లో 132 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు అన్ని డివిజన్లలో చేపట్టాలని పిలుపు నిచ్చారు. మేయర్ యాదగిరి సునీల్‌రావురావు మాట్లాడుతూ.. నూతన పాలకవర్గాని వెన్ను దన్నుగా నిలిచి వందల కోట్ల రూపాయలు తెచ్చి నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్‌కు పాలవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణీహరిశకర్, కమిషనర్ సేవా ఇస్లావత్, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

వరివైపే.. రైతన్న చూపు..



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కాలమేదైనా.. వానాకాలం, యాసంగి తేడా లేకుండా ఆరేండ్లకుపైగా వరి సాగు విస్తీర్ణం పెరుగుతూ వస్తోంది. ప్రత్యామ్నాయ పంటల సాగుపై కనీసం దృష్టిసారించడం లేదు. కూరగాయలు, పప్పుదినుసులు జిల్లాకు కనీసం 3వేల ఎకరాలు కూడా దాటడం లేదు. రైతులంతా వరి మాత్రమే సాగు చేసేందుకు ఆసక్తి చూపడం, ప్రతి సీజన్‌లో ఏర్పడుతున్న అకాల వర్షాలతో నష్టపోతూనే ఉన్నారు. మరోవైపు సాగుఖర్చులూ పెరుగుతున్నా.. వాటిని భరిస్తూ 'నోలాస్.. నోప్రాఫిట్' సూత్రం మీద సాగు కష్టం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా మొత్తంగా 13లక్షల ఎకరాల్లో ఆయా పంటలు సాగవుతాయని అంచనాగడితే అందులో వరి సాగు విస్తీర్ణమే 10లక్షల ఎకరాల్లో సాగవనుంది. ఇక పత్తి ఒకప్పుడు వరి సాగుకు రెండింతయ్యే పరిస్థితుల నుంచి ఇప్పుడు వరి విస్తీర్ణంలో 20శాతానికే పరిమితమైంది. ఇఒక మొక్కజొన్న లక్షలోపు మాత్రమే సాగవనున్నట్టు అధికారులు లెక్కలు తీశారు. ఏదేమైనా యాసంగి సాగులో అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగం వానాకాలం సాగుపై తర్జనభర్జన పడుతున్నారు. మళ్లీ వరివైపే మొగ్గుచూపుతారని అధికారులు పేర్కొంటున్నారు.

యాసంగి సీజన్ పూర్తికావడంతో రైతులు వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు పూర్తి దశకు చేరుకున్నాయి. రోహిణికార్తె ప్రారంభం కావడంతో రైతులు దుక్కులు దన్నే పనిలో పడ్డారు. జూన్ మొదటివారంలోనే నైరూతి రుతుపవనాలు రాష్ట్ర సరిహద్దుకు చేరుకుంటాయని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో జూన్ మొదటివారం నుంచే వర్షాలు ప్రారంభమయ్యే సూచన ఉంది. అయినప్పటికీ గత వానాకాలం అనుభవం రైతులను కలవర పెడుతోంది. 2022 వానాకాలంలో జూన్ మొదటివారంలో కురిసిన వానలు చివరి వారం నుంచి ఆగస్టు చివరి వరకు మళ్లీ మొఖం చూడలేదు. దీంతో తొలుత నాట్లు వేసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈసారి కూడా అదే పరిస్థితి తలెత్తితే పరిస్థితి ఏంటనే మీమాంసలో రైతాంగం ఉంది. మరోవైపు మార్కెట్‌లో పత్తికి ధర పెరగడం లేదు. మరోవైపు ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో సీసీఐకి కేవలం రూ.లక్ష మాత్రమే నిధులు కేటాయించడం వెనుక ఈ సీజన్ నుంచే సీసీఐకి మంగళం పాడే పనిలో కేంద్రం ఉంది. ఇక పత్తికి కనీస మద్దతు ధర కూడా ఉండకపోవచ్చని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయినప్పటికీ ఈసారి సాహసం చేసి ఉమ్మడి జిల్లాలో 2లక్షల ఎకరాల వరకు పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. ఇదే అదనుగా పత్తి నకిలీ విత్తనాలను మార్కెట్‌లోకి తీసుకొచ్చే పనిలో కేటుగాళ్లు పడగా.. వారిని పట్టుకునేందుకు వ్యవసాయ, పోలీసు శాఖలు సంయుక్తంగా టాస్క్‌ఫోర్స్‌గా ఏర్పడి తనిఖీలు చేపడుతున్నారు. అయినప్పటికీ 'మామూళ్ల' వ్యవహారం ఆ తనిఖీలు దాటుకుని మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు వచ్చే అవకాశమూ లేకపోలేదు.

అత్యధికంగా వరి సాగు.. ఆతరువాత పత్తి సాగు..

ఈ వానాకాలం సాగు అంచనాను తీసిన వ్యవసాయాధికారులు అత్యధికంగా వరి సాగవుతుందని తేల్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని అంచనా వేసిన అధికారులు అందులో 10లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని తేల్చారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే కరీంనగర్ జిల్లాలో 3.40వేల ఎకరాల సాగు విస్తీర్ణంలో వరి 2.45 ఎకరాల్లో సాగవనున్నట్టు అంచనా వేశారు. ఇక పత్తి 57వేలు, మొక్కజొన్న 28వేల ఎకరాల్లో సాగవుతుందని చెబుతున్నారు. జగిత్యాల జిల్లాలో 4.42 ఎకరాల సాగు విస్తీర్ణంలో వరి 2.98లక్షల ఎకరాలు, మొక్కజొన్న 63.78వేల ఎకరాల్లో సాగువుతుందని అధికారులు అంచనాగట్టారు. ఇక పత్తి కేవలం 19వేల ఎకరాలకే పరిమితం కానుంది. పెద్దపల్లి జిల్లాలో 2.81లక్షల ఎకరాల సాగు విస్తీర్ణంలో 2.15లక్షల ఎకరాల్లోనే వరి సాగవనుంది. ఇక పత్తి 63వేలా 780 ఎకరాల్లో సాగవనున్నట్టు చెప్పారు. ఇతర పంటలు కేవలం 2వేల ఎకరాల్లోనే సాగవనున్నాయి. రాజన్నసిరిసిల్ల జిల్లాలో 2.40లక్షల ఎకరాల సాగు విసీర్ణంలో అత్యధికంగా లక్షా 62వేలా 36 ఎకరాల్లో వరి సాగవనుంది. 74వేలా 492 ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేశారు. ఇక మిగతా పంటలన్నీ కేవలం 3533 ఎకరాల్లో మాత్రమే సాగవనున్నాయి. ఏదేమైనా 80శాతం విస్తీర్ణంమొత్తం వరి సాగవుతుండగా... పత్తి తరువాతి స్థానం, కొద్దిమొత్తంలో మొక్కజొన్న సాగవనుంది. ఇక కూరగాయలు, పప్పుదినుసులు, ఇతర పంటలు అన్నీ కలిపి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కనీసం 10వేల ఎకరాలు కూడా దాటడం లేదు.

- వానాకాలం యాక్షన్ ప్లాన్ రెడీ
- ఉమ్మడి జిల్లాలో 13లక్షల ఎకరాల్లో ఆయా పంటల సాగు
- వరి సాగయ్యే విస్తీర్ణపు అంచనా 10లక్షల ఎకరాలు
- తరువాతి స్థానంలో 2.15లక్షల ఎకరాల్లో సాగవనున్న పత్తి
- మొక్కజొన్న సాగు లక్షలోపు ఎకరాల్లోనే...
- ఈ ఏడాది ఆయిల్‌పామ్ సాగులోనూ వెనుకంజనే..?
- యాసంగి నష్టాల నుంచి ఇంకా తేరుకోని అన్నదాతలు
- వానాకాలం సాగుపై తర్జనభర్జన పడుతున్న రైతులు

ఇంటింటి బొట్టు కార్యక్రమం



నవతెలంగాణ - కరీంనగర్ : ఈ నెల 31న కరీంనగర్ పద్మనగర్‌లో నిర్మించే టీటీడీ ఆలయానికి భూమిపూజతోపాటు సాయంత్రం నిర్వహించే శ్రీవారి కల్యాణానికి హాజరు కావాలని టవర్ సర్కిల్ ప్రాంతంలో సోమవారం వాణిజ్య వ్యాపారులకు నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ఇంటింటికి బొట్టు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపరాణిహరిశంకర్, కార్పొరేటర్లు వంగల శ్రీదేవిపవన్‌కుమార్, గందె మాధవి, గుగ్గిళ్ల జయశ్రీ, కోల మాలతి, నాంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, అనురాసు కుమార్, ప్రేమ్ కుమార్ ముందడా, ఒంటెల సత్యనారాయణరెడ్డి, చిట్టుమల్ల శ్రీనివాస్, నేతి రవివర్మ, పూసాల శ్రీకాంత్ పాల్గొన్నారు,

భారత రెజ్లర్ల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

సీపీఐ(ఎం) కరీంనగర్ నగర కార్యదర్శి గుడికందుల సత్యం



నవతెలంగాణ - కరీంనగర్ : నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం రోజున తమ న్యాయమైన డిమాండ్ల కోసం, లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న భారత రెజ్లర్లు సాక్షి మాలిక్, భజరంగ్ పునియా, వినేష్ పొగట్‌లను అత్యంత దారుణంగా ఈడ్చుకెళ్లి అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) కరీంనగర్ నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. సోమవారం కోతిరాంపూర్‌లోని ముకుంద లాల్ మిశ్రా భవన్‌లో నిర్వహించిన నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత రెజ్లర్లను సమైక్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగికంగా వేధిస్తూ చిత్రహింసలు పెడుతున్నారని 36 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళనా పోరాటాలు చేస్తుంటే ప్రధాని స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. పైగా అత్యాచారాలు చేస్తున్న ఎంపీకే వత్తాసు పలుకుతూ పార్లమెంటులో పక్కన కూర్చోబెట్టుకోవడం దారుణమన్నారు. బేటి బచావో - బేటి పడావో అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. రెజ్లర్లుకు పార్టీలకతీతంగా ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, ప్రజలు ఐక్య ఉద్యమాలు చేయాలని, నియంతల వ్యవహరిస్తున్న బీజేపీ పాలకుల మెడలు వంచాలని అన్నారు. సమావేశంలో నగర కమిటీ సభ్యులు కొంపల్లి సాగర్, అరవింద్, నాయకులు రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

దీక్ష శిబిరాన్ని భగ్నం చేయడం సిగ్గుచేటు

డీవైఎఫ్ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి



నవతెలంగాణ - కరీంనగర్ : రెజ్లింగ్ క్రీడాకారులు శాంతియుతంగా న్యాయపోరాటం చేస్తూ పార్లమెంట్ నూతన భవనం దగ్గర వెళ్తుండగా లాఠీచార్జి చేసి, దీక్షా శిబిరాన్ని భగ్నం చేయడం సిగ్గుచేటని కేంద్ర ప్రభుత్వాన్ని డీవైఎఫ్ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి విమర్శించారు. సోమవారం స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్, తిరుపతి మాట్లాడుతూ దేశం కోసం ఎంతో కష్టపడి జాతీయస్థాయిలో క్రీడాకారులుగా ఎదిగి ఇతర దేశాలపై పోరాడి ఎన్నో పథకాలు సాధించిన రేజర్లపై మానసికంగాచ లైంగికంగా వేధించారని మండిపడ్డారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్పతి నాయక్, భాస్కర్, నాయకులు రవీందర్, రఘుపతి, అజయ్, వంశీ, చరణ్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు చెరువులో మట్టి తొలగింపు



నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని మాధాపూర్ చెరువు శిఖంలో ఇటీవల ఆలయాల నిర్మాణం కోసం భూమిపూజ చేసి రోడ్డు అనుకొని మట్టిని పోసిన సంఘటన విదితమే. ఇరిగేషన్ అధికారులు సకాలంలో స్పందించి ఆలయ కమిటీ చైర్మన్, ట్రాక్టర్ యజమానులపై ఫిర్యాదు చేశారు. అదే చెరువులో మట్టి కుప్పపై గణపతి విగ్రహాలను పెట్టగా అప్పటి తహసీల్దార్ ఇస్లావత్ బావుసింగ్ నేతృత్వంలో రేకుల షెడ్డు, విగ్రహాలను తొలగించారు. చెరువులో పోసిన మట్టిని తొలగించాలని కొంత మంది గ్రామ నాయకులు హైకోర్టును ఆశ్రయించగా చెరువు శిఖంలో వెంటనే మట్టిని తొలగించాలని ఉత్తర్వులను జారీ చేశారు. ఎట్టకేలకు స్పందించిన ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక అధికారులు స్పందించి సోమవారం చెరువులోని మట్టిని అవే జెసిబి, ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు, స్థానిక సర్పంచ్ కుమ్మరి సంపత్ పనులను పరిశీలించారు.

రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - రామడుగు : మండలంలోని వెదిర గ్రామంలో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూన్ 6న కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టరును రెడ్డి సంఘాల ఐక్యవేదిక నాయకులు సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దొడ్డ లచ్చిరెడ్డి, వెదిర గ్రామ అధ్యక్షుడు వంగల భూమిరెడ్డి, నాయకులు గిరి శ్రీనివాస్‌రెడ్డి, పన్యాల అశోక్‌రెడ్డి, వంచ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని మైలారం గ్రామ శివారులోని దేవునిగుట్ట ప్రదేశంలో నిర్మించిన ఈదుళ్ల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం వాసుగౌడ్, కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభించారు. మొదటిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పత్తి క్వింటాల్‌కు గరిష్ట ధర రూ.7050

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం కాటన్ విడి పత్తి 195 క్వింటాళ్లు 13 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.7050 పలికింది. మోడల్ ధర 6950, కనిష్ట - 6900 పలికింది. అలాగే కాటన్ బ్యాగ్స్‌లలో 6 క్వింటాళ్ల రైతు ఒకరు తీసుకురాగా గరిష్ట ధర 6,800 పలికిందని మార్కెట్ సెక్రటరీ గుగులోతు రెడ్డి తెలిపారు.

పశుమిత్రలకు కనీస వేతనం నిర్ణయించాలి

సీఐటీయూ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్



నవతెలంగాణ - కరీంనగర్

పశుమిత్రలకు కనీస వేతనం నిర్ణయం చేయాలని సీఐటీయూ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా పశువైద్య శాఖ కార్యాలయం ఎదుట ధర్నాచేసి మేనేజర్ మహేందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ పశుమిత్రల వెట్టిచాకిరి రద్దు చేసి, కనీస వేతనం జీవో 60 ప్రకారం రూ.15,600 ఇవ్వాలని, ఎస్ఈఆర్‌పీ డిపార్ట్మెంట్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మేడే స్ఫూర్తితో ఉద్యమం తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది ఆడపడుచులు 8సంవత్సరాలుగా పశు మిత్ర కార్మికులుగా మూగజీవాలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. 8 సంవత్సరాలుగా ఒక రూపాయి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వేట్టి చాకిరీ చేయించుకుంటుందన్నారు. చాలామంది చదువుకున్న పేద మహిళలు, నైపుణ్యం గల వృత్తిని చేపట్టి సేవ చేసినా ఒక రూపాయి వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. వీరిని సెర్ప్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల గుర్తించాలని, కనీస వేతనం నిర్ణయం చేయాలని, గుర్తింపు కార్డులు, యూనిఫామ్స్, గ్లోజులు, మెడికల్ కిట్స్, ప్రయాణ ఖర్చులు, అందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరికి ఎలక్ట్రిక్ బైకులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్త ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు మారెళ్ల శ్రీలత, జిల్లా అధ్యక్షురాలు జాడి లలిత, నాయకులు భూమా అనూష, లక్ష్మి, రేణుక, లిఖిత, కల్పన, రమ, స్వప్న, పద్మ, పూజ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలి

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ - గంగాధర

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాల సన్నాక సమావేశాన్ని గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరో చేస్తారు, ఏమో చేస్తారని చూడకుండా బీఆర్ఎస్ శ్రేణులు ముందుండి దశాబ్ద ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రామడుగు, గంగాధర, చొప్పదండి, బోయినిపల్లి, కొడిమ్యాల, మల్యాల మండలాల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తారు రోడ్డు నిర్మాణం

నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని గునుకులకొండాపూర్ నుంచి చీమలకుంటపల్లి వరకూ రోడ్డును తవ్వి కంకర పోసి వదిలేయడంతో స్థానికులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్న క్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు బామండ్ల రవీందర్ ఆధ్వర్యంలో నిరంతరం నిరసనలు, ఆందోళనలు చేశారు. మే 29న నెహ్రూ విగ్రహం వద్ద అర్ధనగ్న ప్రదర్శనలు, నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఆదివారం తారురోడ్డు వేశారు. దీంతో ఆందోళనా కార్యక్రమాలను రద్దు చేస్తున్న సోమవారం తెలిపారు.

గోశాలకు వరిగడ్డి వితరణ



నవతెలంగాణ - రామడుగు : మండలంలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన ఎడవెల్లి మహిపాల్‌రెడ్డి, కచ్చు బీరయ్య, ఎడవెల్లి రమణారెడ్డి వేములవాడ దేవస్థానంలోని గోశాలకు తమ సొంత ఖర్చులతో వరిగడ్డిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

మారం జగదీశ్వర్‌కు సన్మానం

నవతెలంగాణ - కరీంనగర్ : టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన మారం జగదీశ్వర్‌ను కరీంనగర్‌లోని వారి నివాసంలో పీఆర్‌టీయూ తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లెపాటి వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కరీంనగర్ డీసీఈబీ కార్యదర్శి మారం స్వదేశ్ కుమార్, పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కేతిరి తిరుపతిరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చోల్లేటి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నరుకుల్ల శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

చల్లచల్లగా.. తాటిముంజలు

పోషక విలువలూ మెండు..



నవతెలంగాణ - జమ్మికుంట

వేసవి అంటే భగభగమండే ఎండతోపాటు అనేక ప్రత్యేక రుచులను వెంట తీసుకొస్తుంది. ఇందులో ప్రధానంగా మామిడి పండ్లతో పాటు వేసవిలో చల్లని ఉపశమనం ఇచ్చే తాటి ముంజలు మొదటి వరుసలో ఉంటాయి. కేవలం వేసవిలో లభించే ఈ తాటి ముంజలను చిన్నవారినుంచి పెద్దవారి వరకు ఇష్టంగా తింటారు. జమ్మికుంట మండలంలోని నగరం, నాగారం, వావిలాల, తనుగుల, నాగంపేట, బిజిగిరి షరీఫ్, కోరపల్లి, వెంకటేశ్వర్ల పల్లి, విలాసాగర్, శాయంపేట, ధర్మారం, మడిపల్లి, మాచనాపల్లి, జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి, ఆబాది జమ్మికుంట, కేశవపురం గ్రామాల్లో తాటి చెట్లు ఎక్కువగా ఉన్నాయి. సుమారు 1200 మంది మండలంలో ప్రతిరోజు ఈ తాటి చెట్లను ఎక్కి కల్లు గీసి గౌడ కార్మికులు తమ జీవనోపాధి పొందుతుంటారు. వేసవికాలం ప్రారంభంలోనే తాటి ముంజలు అమ్ముతుంటారు.

అనేక ఉపయోగాలు

తాటి ముంజలు ఆంగ్లం లో పాల్ మై రా ఫామ్, ఐస్ ఆపిల్ అంటారు. శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని 'ఐస్ యాపిల్' అని కూడా అంటారు. చాలామంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే మంచిది. వీటిలో మొత్తంలో క్యాలరీలు, ఎక్కువ మొత్తంలో శరీరానికి కావాల్సిన శక్తి ఉంటాయి. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం. ఎండాకాలంలో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటేందుకు నీటి శాతం అధికంగా ఉన్న ముంజలు తింటే కాపాడుకోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి.

గర్భధారణ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు ముంజల్ని తినాలి. ఫలితంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా.ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ లాంటి ఆరోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తాయి. తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ, బి, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియం.. వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి.

ఎంతో మేలు : ఆలేటి ప్రశాంతి, జమ్మికుంట ప్రకాశం కృషివిజ్ఞాన శాస్త్రవేత్త



ప్రతి సంవత్సరము వేసవి కాలంలో తాటి చెట్లనుండి ప్రకృతిపరంగా సాంప్రదాయపరంగా వస్తున్నటువంటి ముంజకాయలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో సూక్ష్మ పోషకాలు ఉంటాయి. వడదెబ్బకు గురైన వారికి ఎంతో మేలు చేస్తుంది. శరీరానికి మంచి చలువనిస్తుంది.

నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ - హుజూరాబాద్

మండలంలోని కందుల గ్రామంలో సోమవారం విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం తొమ్మిది లక్షల నిధులతో నిర్మించనున్న ఎస్సీ మహిళా సంఘ భవనానికి భూమిపూజ, రూ.2.60లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల విజయ, ఎంపీపీ ఇరుమల రాణి, జెడ్పిటిసి పడదం బక్కరెడ్డి, సర్పంచ్ పడదాం ప్రభావతి, ఉపసర్పంచ్ బెల్లి రాజయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ - శంకరపట్నం : శంకరపట్నం మండలం కన్నాపూర్, మొలంగూర్ రైతు వేదికలో సోమవారం ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సును వ్యవసాయ అధికారి ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉద్యానవన శాఖ అధికారి మంజువా మాట్లాడుతూ 15 ఎకరాపైన వున్న రైతులు తప్పనిసరిగా ఆయిల్ పామ్‌ను వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.సునంద, కె.శ్రావణి, రైతు బంధు సమితి కన్వీనర్ పి.వీరస్వామి, కన్నాపూర్ గ్రామ సర్పంచ్ కాటం వెంకటరమణరెడ్డి, ముత్తారం సర్పంచ్ పంజాల రేణుక, రైతుబంధు సమితి జిల్లా మెంబర్ అంతం తిరుపతి రెడ్డి, కన్నాపూర్ గ్రామ కన్వీనర్ రవిందర్‌రెడ్డి, మండల మెంబర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

లఘుచిత్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ వంగల శ్రీదేవిపవన్‌కుమార్



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్‌లోని మాస్క్ యాక్టింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన వేసవి నట శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కెమెరా ప్రాక్టికల్లో భాగంగా రూపొందించే మూడు లఘు చిత్రాలు, ఒక పాట షూటింగ్‌ను 46వ డివిజన్ కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ కుమార్ క్లాప్ కొట్టి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీదేవి పవన్‌కుమార్ మాట్లాడుతూ చిన్ననాటి నుండి విద్యార్థులకు నటనలో శిక్షణ ఇచ్చి వారిని నటనలో రాణిపించేస్తున్న మాస్క్ యాక్టింగ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ దర్శకుడు అనసూరి భూనాథ్‌చారిని అభినందించారు. కార్యక్రమంలో మాస్క్ ఇన్స్టిట్యూట్ కోఆర్డినేటర్ వంగల శ్రీధర్, కొరియోగ్రాఫర్ రజాక్, కెమెరామెన్ శ్రీకాంత్ కనకం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ - వీణవంక : మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి సుగుణ సోమవారం అనారోగ్యంతో మృతిచెందింది. గ్రామ సర్పంచ్ పోతుల నరసయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, భర్త పోచయ్యకు రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. వార్డ్ సభ్యులు మాడ రవీందర్‌రెడ్డి, చింతల రాజయ్య బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఇట్టవేన రాజయ్య, మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు పైడిమల్ల శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-మానకొండూర్ : టీపీసీసీ పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిడాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలతో మండలంలోని వేరుగుపల్లి, వన్నారం, కొండపల్కల, గంగిపల్లి, గట్టుదుద్దేనపల్లి గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీలను నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్రా చారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్ తెలిపారు. వేరుగుపల్లి గ్రామ అధ్యక్షుడిగా కనుకుంట్ల రమేష్, ఉపాధ్యక్షుడిగా కనుకుంట్ల సూర్య అంజన్, ప్రధాన కార్యదర్శిగా తొప్పెట అంజి, కార్యదర్శిగా కనుకుంట్ల శ్రీధర్, కోశాధికారిగా తుంగ అరుణ్, గట్టుదుద్దేనపల్లి గ్రామ అధ్యక్షుడిగా కనకం సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా జేన్నారం రాజు, ప్రధాన కార్యదర్శిగా కీన్నర శ్రీనివాస్, కార్యదర్శిగా నీరటి సంపత్, కోశాధికారిగా కనకం ప్రవీణ్, కొండపల్కల గ్రామ అధ్యక్షుడిగా యాసాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కుక్క సంపత్, ప్రధాన కార్యదర్శిగా యసాల శంకర్, కార్యదర్శిగా అకునూరి గోపి, కోశాధికారిగా కుక్క చంద్రయ్య, వన్నారం గ్రామ అధ్యక్షుడిగా తాళ్లపెల్లి కిషోర్, ఉపాధ్యక్షుడిగా తాళ్ల పెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపెల్లి శంకర్, కార్యదర్శిగా తాళ్ల పెల్లి సురేష్, కోశాధికారిగాతాళ్ల పెల్లి కొమురయ్య, గంగిపెల్లి గ్రామ అధ్యక్షుడిగా కనకం లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా రెడ్డపాక కుమార్, ప్రధాన కార్యదర్శిగా కొంకటి వంశీ, కార్యదర్శిగా కనకం ఒదేశ్, కోశాధికారి గాఎలగందుల అభిలాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బీఆర్ఎస్ 20వ వార్డు అధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట 20వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్‌రావు అధ్వర్యంలో ఆ వార్డు కౌన్సిలర్ దేశిని రాధ సదానందం అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ వార్డు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గట్టు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా దాస్యపు వెంకటనర్సయ్య, యూత్ అధ్యక్షుడిగా జనగామ వీరేందర్, ఉపాధ్యక్షుడిగా గండు శేఖర్, మహిళా కమిటీ అధ్యక్షులుగా రాపెల్లి శైలజ, ఉపాధ్యక్షులుగా అంబాల సుమలత, సోషల్ మీడియా అధ్యక్షుడిగా బుర్ర అజయ్, ఉపాధ్యక్షుడిగా తాండూరు శ్రీకాంత్‌ను ఎన్నుకున్నట్టు మాజీ ఎంపిటిసి దేశిని సదానందం తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, నాయకుడు నరెడ్ల రాజేశం పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
జగిత్యాల -పెద్దపల్లి
మంగళవారం 30 మే 2023

ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-రాయికల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, నియోజకవర్గ కన్వీనర్ చిలకమర్రి మదన్ మోహన్ పేర్కొన్నారు. సోమవారం బీజేపీ రాయికల్ పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికల్లో కార్యకర్తలు నిర్వహించాల్సినటువంటి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు డాక్టర్ శైలేందర్ రెడ్డి, పన్నాల తిరుపతి రెడ్డి,జగిత్యాల పట్టణ ఇన్చార్జి భూమి రమణ,బీర్పూర్ ఇన్‌చార్జి పడాల తిరుపతి,రాయికల్ పట్టణ,మండల అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,అన్నవేని వేణు, ప్రధాన కార్యదర్శిలు ఆకుల మహేష్,బొడుగం శ్రీకాంత్ రెడ్డి,తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

• ఎంపీపీ గోలి శోభ సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-పెగడపల్లి



ఉచిత కళ్లద్దాలు అందిస్తున్న ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు.

ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గోలి శోభ సురేందర్‌రెడ్డి అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగును సర్పంచ్ గోలి మహేందర్‌రెడ్డితో కలిసి ఎంపీపీ గోలి శోభ సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆదినవేణి తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్, సిహెచ్‌ఓ మహేందర్‌రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్‌లు శ్రీనివాస్, జయశీల, హెల్త్ అసిస్టెంట్ శ్రీకాంత్‌రెడ్డి, బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కుంటాల శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు కళావతి, రాజేశ్వరి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్లాపూర్



మాట్లాడుతున్న ఎంపీపీ

రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలను గ్రామ స్థాయిలో విజయ వంతంగా నిర్వహించాలని ఎంపీపీ కాటిపెల్లి సరోజన, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో రాజ శ్రీనివాస్, ఎస్ఐ నవీన్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం



చెక్కులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-రాయికల్

వైద్య చికిత్స కోసం నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచే సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన లక్షా80 వేల రూపాయలను చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ చొరవతో లబ్ధిదారులకు చెక్కులు మంజూరు అయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి, నాయకులు తోగిటి ప్రసాద్, లింగంపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-జగిత్యాల

ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో పండుగ వాతా వరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహిం చనున్నట్టు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్, ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు బిఎస్ లతా, మంద మకరంద, జిల్లా అధికారులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో జడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండల ంలోని చలిగల్ గ్రామంలో గంగ మ్మతల్లి దేవాలయం ఆవరణంలో శివుడి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు దావ వసంత సురేష్, ఎమ్మెల్యే సతీమణి రాధిక సంజయ్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్ల గంగ నర్సు రాజన్న, సీనియర్ నాయకులు చెట్లపెల్లి సత్తన్న,నాయకులు బాలె చందు,కోరుట్ల శేఖర్, తరాల వెంకటేష్, అరిగేలా వేణు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-జగిత్యాల

రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో రైతుల ఇచ్చిన లక్ష రూపాయల రుణ మాఫీ చేసి, బ్యాంకుల నుంచి రుణవిముక్తి కల్పించాలని బిజెపి కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, ముద్దం రాము, వరుణ్‌కుమార్, నర సింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తిరుపతి, వెంకటేష్, రాములు, లింగారెడ్డి, రాజేష్ రైతులు,నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ సీసీఈ నవీన్ మిట్టల్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం "దోస్త్"(డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్, తెలంగాణ)-2023 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ అడ్మిషన్ల కోసం సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ మౌఖిక ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బోధన. బోధనేతర సిబ్బంది కలిసి సమిష్టిగా ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు వెంటనే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్‌లు తీసుకోవాలని సూచించారు. ఈ ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కే.వేంకయ్య, కళాశాల లెక్చరర్లు టి.మధుబాబు, అంజయ్య,గణేష్, జూనియర్ అసిస్టెంట్ బాబుతో పాటు విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను కలిసి వివరిస్తున్న లెక్చరర్

రైతులను మిల్లర్లు, ప్రజాప్రతినిధులు దోచుకుంటున్నారు..

-ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

-జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్

నవతెలంగాణ-పెగడపల్లి

రైతులను మిల్లర్లు, ప్రజాప్రతినిలు దోచుకుంటున్నారని ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తు న్నామని డీసీసీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేవని, కాంగ్రెస్ పార్టీ 40 సంత్సరాలలో రైతులకు ఎం చేసింది అని మంత్రి కొప్పుల ఈశ్వర్ పెగడపెల్లి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి



మాట్లాడుతున్న డిసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్

రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా హమాలీ ఖర్చు కూడా ప్రభుత్వమే భరించి కొనుగోలు చేసిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లు క్వింటాలుకు నాలుగు నుండి ఆరు కిలోల వరకు కటింగ్ చేస్తుంటే మంత్రి ఎందుకు స్పందిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో రివ్యు మీటింగ్ ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందులు పెడుతున్న మిల్లర్ల పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇప్పటి వరకు ఎంత మంది మిల్లర్లకు నోటీసులు జారీ చేశారు.లారీలు సకాలంలో రాక తూకం వేసిన ధాన్యాపు బస్తాలు మొత్తం సెంటర్ల వద్ద ఉండిపోవడంతో అకాల వర్షాలకు ధాన్యపు బస్తాలు కూడా తడిసిపోతు న్నాయన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే మంత్రి ఆత్మీయ సమ్మేళనాలు అంటూ సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రెండు మూడు రోజుల్లోగా సమస్యను పరిష్కారం చెయ్యకపోతే పెగడపెల్లి రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, సర్పంచ్‌లు గోలి మహేందర్‌రెడ్డి, ఈరెల్లి శంకర్, పార్టీ సీనియర్ నాయకులు సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, పూసల తిరుపతి, తడగొండ రాజు, మాజీ ఏఎంసి చైర్మన్ ఒరుగల శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్లు తోట మల్లేశం, మద్దెల సుధీర్, పాపిరెడ్డి, శేఖర్ రెడ్డి, విజయ భాస్కర్, చంద్రశేఖర్, రాజిరెడ్డి, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వృద్ధుడి వినూత్న నిరసన

• అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ మెడలో ప్లకార్డు

• చంపుతామంటూ సర్పంచ్ బెదిరిస్తున్నారని ఆరోపణ

• ఆర్డీవో హామీతో.. నిరసన విరమణ

నవతెలంగాణ- జగిత్యాల



న్యాయం చేయమంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఓ వృద్ధుడు ప్రజావాణిలో వినూత్నంగా నిరసన తెలిపాడు. అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలని మెడలో బోర్డు తగిలించుకొని కలెక్టరేట్ ఆవరణలో బైఠాయించాడు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన చెవుల మల్లయ్య తన ఇంటికి వెళ్లే దారిని గ్రామ సర్పంచ్ మరికొంత మందితో కలిసి కందకం తవ్వి మూసి వేశాడని ఆరోపించాడు. తన ఇంటికి వెళ్లేందుకు ఇప్పుడు దారి లేదని సమస్యను పరిష్కరించాల్సిందిగా గత నెలలో ప్రజావాణితో పాటు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని ఆవేదన చెందాడు. బతుకుదెరువు కోసం తన ఇద్దరు కొడుకులు గల్ఫ్ బాట పట్టారని వెనుక ముందు ఎవరు లేని తనను సర్పంచ్ చంపుతానని బెదిరిస్తున్నాడని మల్లయ్య ఆరోపించాడు. చివరికి పోలీసులు అక్కడి వెళ్లి ఆర్డీవోతో మాట్లాడించగా.. సమస్య పరిష్కారం చూపుతామనడంతో మల్లయ్య దంపతులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

ఘనంగా టీపీటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఆవిర్భావ వేడుకలు సోమవారం జగిత్యాలలో ఘనంగా జరిగాయి. టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ అధ్యక్షతన జరుగగా దరూర్ క్యాంపు కార్యాలయంలో టీపీటీఎఫ్ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోగ రమేష్ మాట్లాడుతూ.. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఏపీటీఎఫ్ నుంచి టీపీటీఎఫ్ ఆవిర్భావించిందని తెలిపారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. అవసరమైన సమయాల్లో ఉమ్మడి ఉద్యమాలను చేపట్టి చురుకైన పాత్ర పోషించామన్నారు. సామాజిక స్పృహ, చైతన్యం కల్గిన ఏకైక సంఘం టీపీఎటీఎఫ్ అని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రమేష్ అన్నారు. ఎప్పటికి టీపీటీఎఫ్ వారసత్వాన్ని కొనసాగిస్తామని చెప్పారు. సీపీఎఫ్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు ఇతర బిల్లులు వెంటనే మంజూరు చేయాలని రమేష్ కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోగ రమేష్, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం, సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు సూధ రాజేందర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు లక్ష్మీనరసయ్య, రాచమల్ల మహేష్,అప్పాల గంగయ్య వేముల సుధాకర్,ఎండి ఫక్రుద్దీన్ వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

బృహతి పల్లె ప్రకృతి వనంలో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



జగిత్యాలరూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలోని బృహతి పల్లె ప్రకృతి వనంలో అగ్ని ప్రమాదం వల్ల సుమారు 14000 చెట్లు కాలిపోయాయని, దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని గ్రామ సర్పంచ్ ప్రవీణ్, కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

ఈపీఎఫ్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-గోదావరిఖని:



పీఎఫ్ పెన్షన్ సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు

కేశోరాం సిమెంట్ కర్మాగారంలో ఈపీఎఫ్‌ఓ వారు సోమవారం కార్మికులకు ఈపీఎఫ్‌పై పెద్ద ఎత్తున అవగాహన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈపీఎఫ్‌ఓ అధికారి ఏనుగు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈపీఎఫ్ ద్వారా కార్మికుల సమస్యలతో పాటు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఆన్‌లైన్ క్లెయిమ్‌లు, ఈపీఎఫ్ సేవలు వివరించారు. రిటైర్డ్ ఉద్యోగులకు పీఎఫ్ పెన్షన్ సర్టిఫికెట్ ఇచ్చారు. కార్యక్రమంలో ఈపీఎఫ్ అధికారులు అలివేణి కోట, జి.అనిల్ కుమార్, కేశోరాం సిమెంట్ ప్లాంట్ హెడ్ ఎం.శ్రీనివాస రెడ్డి, హెచ్‌ఆర్ హెడ్ గోవింద రావు, డీజీఎం అకౌంట్స్ త్రిపాఠి, వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పెరుక కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలోని ఐకేపీ వరి కొనుగోలు కేంద్రంలో బుక్ కీపర్‌గా పని చేస్తున్న పెరుక కృష్ణ వారం క్రితం వడదెబ్బతో చనిపోయాడు. సోమవారం ప్రజా సంఘాల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యారావు మాట్లాడుతూ... వడ దెబ్బ వల్ల ఐకెపి సెంటర్‌లో పని చేస్తున్న పెరుక కృష్ణ మరణించడం పట్ల సంతాపం తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇప్పించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, పిల్లలకు మెరుగైన విద్య అందించాలని, దళిత బంధు ఇప్పించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కొమురయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కేవీపీఎస్ మాజీ జిల్లా నాయకులు, మంథని లింగయ్య ఉన్నారు.



సమ్మర్ క్యాంప్ ముగింపు

నవతెలంగాణ-గోదావరిఖని:



సన్మానిస్తున్న కార్మికులుల

గోదావరిఖని అడ్డగుంట పల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్‌లో విక్టరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ వారి ఆధ్వర్యంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్ కోచింగ్‌లో సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం సోమ వారం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు రకరకాల క్రాఫ్ట్ తయారు చేశారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌ను 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు వారి విద్యాభ్యాసంతో పాటు నిర్వహించారు. ఇందులో భాగంగా పేపర్ క్రాఫ్ట్, పెయింటింగ్స్, డ్రాయింగ్స్, ఫ్లవర్ మేకింగ్ మరెన్నో గృహోపకరణాలు, కళాకృతులు నేర్పించారు. చెస్ రామయ్య ఆధ్వర్యంలో చెస్‌లో 30 మంది విద్యార్థులు శిక్షణ పొందగా వారికి మండల స్థాయి పోటీలు నిర్వహించి బహు మతులు అందజేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ప్రతిభా పురస్కార్ సర్టిఫికెట్స్, మెమోంటోస్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, కరెస్పాండెంట్ వెంకటేశ్వరరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, విక్టరీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ వరలక్ష్మి, చెస్ రామయ్య, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

జిడికె1, 3వ ఇంక్లయిన్‌ను సందర్శించిన డైరెక్టర్

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ ఇంక్లయిన్ గనిని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. గనికి సంబంధించిన పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జీడికే 1, 3వ గనిలో రక్షణతో కూడిన నిర్దేశిత ఉత్పత్తి, ఉత్పాదకత, మ్యాన్ పవర్, యంత్రాల వినియోగం తదితర అంశాల గురించి సమీక్షించి తగు సూచనలు చేశారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఏజెంట్ బాణోతు సైదులు, సర్వే అధికారి ప్రభాకర్, అఫిషియేటెడ్ మెనేజర్ శ్రీనివాస్, సంక్షేమాధికారి హనుమంత రావు తదితరులున్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-గోదావరిఖని:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలని సింగరేణి ఆర్జీ 1, 2 జీఎంలు చింతల శ్రీనివాస్, ఎ.మనోహర్ అధికారులకు సూచించారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం అధికారులతో ఏర్పాట్లపై వారు సమీక్షించారు. సింగరేణిలోని అన్ని ఏరియాలలో జూన్ 2 నుండి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను కన్నుల పండువగా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో ఏరియాలకు సంబంధించిన ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం రామ్ మోహన్, ఏరియా ఇంజనీరు రామ్ మూర్తి, ఏజీఎం ఫైనాన్స్ రామ కష్ణ, డీజీఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మి నారాయణ, ఏజెంట్ 11 గ్రూప్ చిలక శ్రీనివాస్, డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్, డీజీఎం అధికారులు నవీన్, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతాల్లో చెట్ల పొదలు తొలగించండి

నవతెలంగాణ-గోదావరిఖని:



చూపిస్తున్న నాయకులు

రామగుండం కార్పొరేషన్ 3వ డివిజన్ అంబేద్కర్ భవన్ లైన్ ఓల్డ్ విస్డం స్కూల్ ఎదుట ఉన్న ఇండ్ల పక్కన ఖాళీ స్థలంలో చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి పాములు, విష పురుగులకు స్థావరాలు అయ్యాయని, వర్షాకాలంలో పరిస్థితి భయం, భయంగా ఉంటుందని సీపీఐ(ఎం) ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి ఒక ప్రకటనలో తెలిపారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా ఇండ్లలో నుండి వెలువడే నీరు ఇండ్ల పక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో నిలిచి దుర్వాసన భరించలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. నీటి గుంటలు పందులకు ఈత కొలనులు అయ్యాయని, విస్డం స్కూల్ పక్క నుండి రెండు వీధులను కలుపుతూ రోడ్డు వేయడానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ వేశారని, కానీ రోడ్డు నిర్మించలేదని, కాలనీ వాసులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు కాలనీ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.

నీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-గోదావరిఖని:

అంతర్గత పైప్ లైన్ల అనుసంధాన పనుల కారణంగా మెటర్నిటీ హాస్పిటల్ (రమేష్ నగర్) ట్యాంక్ పరిధిలో రేపటి నుండి రెండు రోజుల పాటు మంగళ, బుధ వారాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ బి.సుమన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కోరారు.

ఈ నెల 31న పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-ముత్తారం:

ఈ నెల 31న ముత్తారం మండలం మైదబండ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కె.వరంధన్ ఒక ప్రకటనలో తెలిపారు. అంటరానితనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నివారణ కోసం అవగాహన కల్పించేందుకు ప్రతి నెల చివరి తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు..

• కిడ్నీవ్యాధితో బాధపడుతున్న యువతి

• మతిస్థిమితం లేని తండ్రి

• దాతలు సాయం చేసి, ఆదుకోవాలని వేడుకోలు



ఆస్పత్రిలో స్రవంతి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఓ నిరుపేద యువతి ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తోంది. కిడ్నీ సంబంధిత వ్యాధితో పాటు ఇంటి పెద్ద దిక్కు తండ్రికి మతిస్థి మితం లేకపోవడం, చికిత్స చేయించుకునే స్తోమత లేక కొట్టు మిట్టాడుతోంది. దాతల సాయం కోసం ఎదురుచూస్తోంది. ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన దుంపేటరాములు- సుశీలకు ముగ్గురు కుమార్తెలు. రెండో కుమార్తె స్రవంతి(23) కొన్ని రోజులుగా స్రవంతి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. చికిత్స నిమిత్తం జగిత్యాల ఆస్పత్రికి అక్కడి నుంచి కరీంనగర్‌లోని చెల్మెడా ఆనంద్‌రావు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి ఆమెకు ఒక్క కిడ్నీతో పాటు మరో కిడ్నీకి కూడా ఇన్ఫెక్షన్ రావడంతో ఆమె పరిస్థితి మరింత విషమంగా ఉందని చెప్పారు. మెరుగైన చిక్సిత కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఇంటి పెద్ద దిక్కు లేకపోవడంతో వారి పరిస్థితి నరకంగా మారింది. ప్రస్తుతం ఆమెకు రూ. 40 వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చు అవుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు. మానవతా హృదయంతో ముందుకు వచ్చి తమకు తోచిన సాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. ఫోన్ పే,లేదా గుగుల్ పై ద్వారా 7993365102 నెంబర్‌కు సాయం అందించాలని కోరుతున్నారు.

సమయపాలన పాటించని సూపరింటెండెంట్

నవతెలంగాణ-పెగడపల్లి



పెగడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా చక్రధర్‌గౌడ్ నాలుగు నెలల క్రితం బాధితులు స్వీకరిం చారు. కొన్ని రోజుల నుంచి కార్యాలయానికి రావడంతో సమయపాలన పాటించడం లేదు. అంతే కాకుండా కింది స్థాయి సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో అధికారం నాదేనంటూ నన్ను కలవనిది ఏ పని జరగదని ఎంపీడీవోనే తానే అన్నట్టు సమాచారం. ఎంపీడీవో కార్యాలయానికి పని నిమిత్తం వచ్చే ప్రజలను ప్రజా ప్రతినిధులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దశాబ్ది ఉత్సవాలు అట్టహాసంగా చేపట్టాలి

• ఎంపీపీ లౌవుడియా సంధ్యారాణి సురేందర్

నవతెలంగాణ-రాయికల్



మాట్లాడుతున్న ఎంపీపీ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాలను అట్టహసంగా చేపట్టాలని ఎంపీపీ లౌవుడియా సంధ్యారాణి సురేందర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జూన్ 2 నుండి జూన్ 22 వరకు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల కార్యక్ర మాలపై సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయిలో తప్పక నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగుల సంతోష కుమార్, తహసీల్దార్ ఖయ్యుం, ఎస్సై దేవేందర్, పిఆర్ఎఈ ప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) వర్టికల్స్‌పై శిక్షణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్




పాల్గొన్న పోలీసు అధికారులు

జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్‌రావు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) వర్టికల్స్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్‌రావు మాట్లాడుతూ.. స్టేషన్ హౌస్ ఆఫీసర్ వర్టికల్స్‌కి సంబం ధించి అధికారులు అన్ని విభాగాల పని తీరుపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి, ప్రతి విభాగం పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రతిరోజు సమీక్ష నిర్వహించాలని ప్రస్తుతం పోలీస్ శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరిగిందన్నారు. ప్రతి పోలీసు అధికారి శ్రద్ధతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని అన్నారు. వివిధ విభాగాల విధినిర్వహణ సందర్భంగా ఎలాంటి సందేహాలు తలెత్తినపై అధికారులను సంప్రదించి నివత్తి చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలపై సత్వరం స్పందిస్తూ మెరుగైన సేవలను అందించడం ద్వారానే పోలీస్‌శాఖపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లలోని అన్ని విభాగాల పనితీరుపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వేగవంతంగా పనిచేయడం ద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయనే విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. 5 ఎస్ కార్యక్రమం అమలుతీరును ప్రతిరోజు పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల ఆవరణను అహ్లాదకరంగా రూపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నరేష్, అశోక్, సందీప్, రామకృష్ణ, సుధాకర్ ఆర్‌ఎస్ఐ దినేష్, డీసీఆర్‌బీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



మాట్లాడుతున్న ఎంపీపీ జాజాల భీమేశ్వరి

గ్రామ గ్రామాన దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ జాజాల భీమేశ్వరి కోరారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ జాజాల భీమేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరపాలని సూచించారు. జూన్ 2 నుండి 22వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధికారులు భాగస్వామ్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శివాజీ, ఎంపీడీవో కట్కం ప్రభు, ఎంపీఓ కృపాకర్, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

పీఎఫ్ సదుపాయాల అవగాహన శిబిరం

నవతెలంగాణ-జగిత్యాల:

పీఎఫ్ ఖాతాదారుల సమస్యల పరిష్కారం కోసం పీఎఫ్ కార్యాలయం కరీంనగర్ రీజియన్ ఆధ్వర్యంలో రీజినల్ కమిషనర్ తానయ్య ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య హై స్కూల్‌లో నిధి ఆప్కే నికట్ 2.0 కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె. రామాచారి మాట్లాడుతూ.. ప్రతినెల 27న ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరించనున్నట్టు తెలిపారు. సేవలను పీఎఫ్ ఖాతాదారులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు పవన్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో దశాబ్ది వేడుకలు

సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల :
ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, ఎన్.ఖీమ్యా నాయక్‌తో కలిసి కలెక్టర్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, జెడ్‌పీ సీఈఓ గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులు

ముస్తాబాద్ బంద్ సక్సెస్

గ్రామపంచాయతీ ముందు ధర్నా, ప్రజావాణిలో ఫిర్యాదు


గ్రామపంచాయతీ ముందు ధర్నా చేస్తున్న అఖిలపక్షం నాయకులు.

నవతెలంగాణ - ముస్తాబాద్ : ముస్తాబాద్‌లో అక్రమ కట్టడాలను నిరసిస్తూ సోమవారం విపక్షం నాయకులు పిలుపుమేరకు బంద్ సోమవారం విజయవంతమైనది. పంచాయతీ కార్యాలయం ఎదుట నాయకులు ధర్నా నిర్వహించి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు కనిమేని చక్రధర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలందరికీ ఒక న్యాయం.. అధికారం, డబ్బులు ఉన్నవారికి మరొక న్యాయం ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించకపోతే పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నరసింహులు, రాజు, కృష్ణ, ఉపేందర్, శంకర్, గోపి, భాను, మహేందర్, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'దశాబ్ది ఉత్సవాలపై ఉన్న శ్రద్ధ రైతులను ఆదుకోవడంపై లేదు'


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న లంబాడీల ఐక్యవేదిక నాయకులు.

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : ప్రభుత్వానికి దశాబ్ది ఉత్సవాలపై ఉన్న శ్రద్ధ రైతులను ఆదుకోవడంపై లేదని లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన అనంతరం నరేష్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి దశాబ్ది ఉత్సవాలు చేస్తున్న సీఎం కేసీఆర్, అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోలేకపోయారని అన్నారు. ఎకరానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని అని హామీ ఇచ్చి, నేటి వరకు ఏ ఒక్క రైతుకు అందించలేదని విమర్శించారు. జూన్ 2 నాటికి ఐకేపీ కేంద్రంలో ఉన్న వరి ధాన్యాన్ని మొత్తం తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా నాయకులు రమేష్, నరహరి, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీఈయూ సిరిసిల్ల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్


ఐసీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ - సిరిసిల్ల : సిరిసిల్ల ఎల్బీసీ బ్రాంచి ఉద్యోగుల సంఘం (ఐసీఈయూ) అధ్యక్షుడిగా బి.పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీనివాస్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసీఈయూ) నూతన కార్యవర్గం (2023-24) ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షుడిగా జి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా జె.నర్సింహారెడ్డి, పి.గంగారాం, కోశాధికారిగా ఎస్.బాలగంగాధర్, కార్యవర్గ సభ్యులుగా ఎస్.కిరణ్, ఎన్.హరీశ్, వి.కావ్య పి.భూమయ్య, జీఎంగా ఎన్.దినకర్ ఎన్నికయ్యారు. ఎన్నికలను నిర్వహించిన డివిజనల్ అధికారులు రవీంద్రనాథ్ రామ్మోహన్, ఆర్‌వి.రమణ, వి.వామన్‌రావు, నూతన కార్యవర్గానికి సిరిసిల్ల ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కనీస సౌకర్యాలు కల్పించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి భూముల క్రయ విక్రయాల, పహానీ, పలు ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించాలని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి సోమవారం మాల మహానాడు అధికార ప్రతినిధి మాల్యాల రాజ్‌వీర్ వినతిపత్రం అందజేశారు. మౌలిక వసతులు, టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో గంభీరావుపేట ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేద యువతి పెండ్లికి ఆర్థికసాయం


పెండ్లి కూతురికి ఆర్థిక సహాయం చేస్తున్న గుండారపు కృష్ణారెడ్డి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన శివరాత్రి లక్ష్మి- రాజు కూతురు శిరీష వివాహానికి ఎల్లారెడ్డిపేట ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి సోమవారం 5116 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎనగందుల నరసింహులు, నేవూరి పద్మరెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, బంధారపు బాల్‌రెడ్డి, సుంకి భాస్కర్, హసన్, జుబేర్, విఆర్ఏ కొత్త రాజు పాల్గొన్నారు.


బాలాలయ నిర్మాణం కోసం స్థలం పరిశీలన


స్థల పరిశీలన చేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని పశువుల సంతలో బాలాలయ నిర్మాణం కోసం సోమవారం ప్రజాప్రతినిధులు స్థల పరిశీలన చేశారు. శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ నిర్మాణం కోసం కోటి 80లక్షల రూపాయలను రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేశారు. పురాతన ఆలయాన్ని తొలగించి అదే స్థలంలో సుందరీకరిస్తూ నూతన ఆలయ నిర్మాణం చేస్తున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటిసి పందిళ్ళ నాగరాణి, ఆలయ కమిటీ చైర్మన్ నంది కిషన్, కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మేగి నర్సయ్య, నాయకులు బండారి బాల్‌రెడ్డి, ఎలగందుల నరసింహులు, చందనం శివరాంకృష్ణ, ఎడ్ల సందీప్ పాల్గొన్నారు.

ఫిజియోథెరపి సేవలు వినియోగించుకోవాలి

ఆరోగ్య కేంద్ర సూపరింటెండెంట్ బాబు


డాక్టర్ బాబు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫిజియోథెరపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ బాబు తెలిపారు. పలు ఫిజియథెరపి సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వెన్ను, వీపు నొప్పి కండరాలు బలపడటానికి, లిగమెంట్ స్ప్రైన్స్, అన్ని రకాల చిన్న చిన్న జాయింట్లు బలపడటానికి, కండరాల నొప్పి, దీర్ఘ కాలిక నొప్పి నివారణకు కండరాలు, దీర్ఘకాలిక నొప్పి, సమస్యలు ఉన్నవారు ఫిజియోథెరపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్‌కు సీపీఐ(ఎం) నాయకుల వినతి

నవతెలంగాణ - సిరిసిల్ల
సిరిసిల్ల పట్టణంలో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అదనపు కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి నాయకులు కోడం రమణ, ఎలిగేటి రాజశేఖర్ మాట్లాడారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రం అయిన తర్వాత పట్టణంలో 7 గ్రామాలను విలీనం చేసిన తర్వాత శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ తరుణంలో మున్సిపల్ పరిధిలో అనేక నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. చాలామంది మున్సిపల్ చట్టం ప్రకారం పర్మిషన్ తీసుకోకుండా, ఇంకొందరు నిబంధనలు పాటించకుండా నిర్మాణాలను చేపడుతున్నారన్నారు. దీంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడుతున్నా సంబంధిత అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడంతో పలు అనుమానాలు తావిస్తోందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల మున్సిపల్ పట్టణం అభివృద్ధిలో జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డులను తీసుకోవడం జరుగుతుంది కానీ మున్సిపల్ చట్టంలోని నిబంధనలు ఇక్కడ అమలు కాకపోవడం ఇక్కడి అధికారుల పనితీరుకు అద్దం పడుతుందన్నారు. సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు సంబంధించి కానీ మున్సిపల్ కార్మికులకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం అడిగిన ప్రతిసారి లోటు బడ్జెట్ ఉందని చెబుతున్న మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాల వలన పెద్ద ఎత్తున మున్సిపల్ ఆదాయానికి గండి పడుతున్నా ఎందుకు చూస్తూ ఊరుకుంటున్నారో అర్థంకాని పరిస్థితి వాపోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించి సిరిసిల్ల మున్సిపల్ పట్టణ పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తిచేసిన, ప్రస్తుతం నిర్మాణాలు కొనసాగుతున్న వాటన్నిటినీ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అని తేడా లేకుండా పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం అనుమతి లేకుండా, నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టిన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

డివిజన్ స్థాయి అధికారులు రాకపోవడంతో ప్రజాప్రతినిధుల ఆగ్రహం

నవతెలంగాణ - తిమ్మాపూర్ :
తిమ్మాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మూడు నెలలకోసారి జరిగే సర్వసభ్య సమావేశం ముచ్చట్లతోనే ముగియగా, సమావేశానికి సగం మంది సభ్యులు, సగం మంది అధికారులు మాత్రమే హాజరయ్యారు. ముందుగా ఎజెండా అంశాలను అధికారులు చదివి వినిపించగా, ఎన్నిసార్లు సమస్యల గురించి చెబుదామనుకున్నా డివిజన్ స్థాయి అధికారులు మొత్తం రారని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. మండల స్థాయి అధికారులతో సమస్యలు పరిష్కారం కావడం లేదనీ, సమావేశానికి డివిజన్ స్థాయి అధికారులను రప్పించాలని పొలంపల్లి ఎంపీటీసీ సభ్యుడు రమేష్ డిమాండ్ చేశారు. అగ్రికల్చర్ నివేదికను ఏవో సురేందర్ చదివి వినిపించారు. ఆరు నెలలైతే మా పదవి ముగుస్తుందనీ, పెండింగ్ పనులపై ప్రజలకు మేము ఏం సమాధానం చెప్పాలని మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య ప్రశ్నించారు. విద్యుత్ అధికారులు పనుల్లో నిర్లక్ష్యం చేస్తే అధికారులను రూమ్‌లో నిర్బంధించే పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. శానిటేషన్ నిధులు మూడున్నరేళ్లుగా రావడం లేదని సర్పంచులు ఉమారాణి, ఎల్లేశ్ మెడికల్ ఆఫీసర్‌ను నిలదీశారు. హెల్త్ సబ్ సెంటర్ కోసం దాదాపు పదిహేనేళ్ల క్రితం మన్నెంపల్లి గ్రామంలో ల్యాండ్ కొన్నామని, అందులో నేటికి ఎలాంటి నిర్మాణం చేపట్టలేదని సర్పంచ్ అంజయ్య అన్నారు. ఆ భూమి అన్యాక్రాంతం అవుతుందనీ, అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో ఇప్పటివరకు చాలా అభివృద్ధి పనులు పూర్తి చేశామని, ఇంకా ఏమైనా మిగులు పనులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యేతో చర్చించి పూర్తిచేస్తామన్నారు. సర్పంచులు, ఎంపీటీసీల, అధికారుల సహకారంతో తిమ్మాపూర్ మండలానికి జాతీయస్థాయిలో అవార్డు రావడం చాలా గర్వకారణమని అన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, తహశీల్దార్ కనుకయ్య, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.


నివేదికను చదివి వినిపిస్తున్న అధికారులు (చిత్రంలో ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి)

రాష్ట్ర స్థాయి పోటీలకు వీర్నపల్లి క్రీడాకారులు



నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండల క్రీడాకారులు సీఎం కప్ 2023 పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వాలీబాల్‌లో దాసరం రాకేష్, శ్రీజ, పూజ, శృతి, కబడ్డీలో కార్తిక్, పావని, పూజిత, అభినయశ్రీ, సుష్మిత, సంధ్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని జెడ్పీటిసి కళావతి, ఎంపిపి భూలా, సర్పంచ్ పాటి దినకర్, ఎంపిటిసి అరుణ్ కుమార్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఎంపిడివో నరేష్, పిడి ప్రతాప్ కుమార్ అభినందించారు.

వృథాగా మిషన్ భగీరథ నీరు


వృథాగా పోతున్న నీరు

నవతెలంగాణ - వీర్నపల్లి : మండల కేంద్రంలో వాటర్ ట్యాంక్ నుంచి మిషన్ భగీరథ నీరు వృథాగా పోతుంది. ఎండాకాలంలో నీళ్లు రాక ఇబ్బందులు పడుతుంటే సాకులు చెప్పడం తప్ప ట్యాంక్ నిండి నీళ్ల నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వృథాగా అరికట్టి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

డాక్టర్ గోలి మోహన్ ఎంతో ఆదర్శం


యాంటీ డ్రగ్ లోగోతో ఉన్న టీ-షర్ట్స్ ను ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్లు

నవతెలంగాణ - వేములవాడ : రోజురోజుకు విచ్చల విడిగా పెరిగిపోతున్న డ్రగ్స్‌ను నిరోధించడమే లక్ష్యంగా వేములవాడ పట్టణంలో రాయల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం పట్టణంలోని 9, 12 వార్డ్ క్రీడాకారుల మధ్య జరిగిన మ్యాచ్‌ను కౌన్సిలర్లు గోలి మహేష్, రామతీర్థపు కృష్ణవేణిహరీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వలన యువత భవిష్యత్తు పాడైపోతుందని, వాటికి బానిస కాకుండా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని, భావితరాలను డ్రగ్స్ రహిత సమాజంగా నిర్మించాలని అన్నారు. వేములవాడ పట్టణంలోని 28 వార్డులకు వార్డుకు ఒక టీమ్ చొప్పున 28 టీం లతో పెద్ద ఎత్తున ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్న రాయల్ క్రికెట్ క్లబ్ నిర్వాహకులతో పాటు క్రీడాకారులను ఆర్థికంగా, మానసికంగా ప్రోత్సహిస్తున్న ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గోలి మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మోహన్ వంటి ఆదర్శ నాయకులు నేటి సమాజానికి ఎంతో అవసరం అంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆశా ప్రవేశ పరీక్ష రద్దు చేయాలి

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెళ్ల శ్రీలత


అధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశ కార్యకర్తలు

నవతెలంగాణ - కరీంనగర్ : ఆశా కార్యకర్తలకు ప్రవేశ పరీక్ష రద్దు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదర్‌కు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్ల శ్రీలత మాట్లాడుతూ ఆశా వర్కర్లు 18 సంవత్సరాల నుంచి ఈ పని చేస్తున్నారని తెలిపారు. ఇన్ని సంవత్సరాల నుండి లేనిది ఇప్పుడు ఆశాలకు పరీక్ష పెట్టాలని, 50శాతం మార్కు రాకపోతే తీసేస్తామని ప్రభుత్వం బెదిరించడం సరికాదన్నారు. అందుకనే రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసిన పోరాటాలు చేస్తున్నట్టు చెప్పారు. జూన్ 5న ఆశాడే సందర్భంగా పీహెచ్ సీల ముందు ధర్నాలు చేయడం, జూన్ 15న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. రాష్ట్ర కమిటీ మేరకు మన కరీంనగర్ జిల్లాలో జిల్లాలోని ఆశలందరూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రంగనవేని శారద, జిల్లా కోశాధికారి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు రామగిరి రాజమణి, సరిత పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో సోమవారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిమ్మాపూర్ ఏఈఓ భావన, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించి విస్తరించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. రైతులకు సబ్సిడీ మీద మొక్కలు అందజేయడంతో పాటు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, మొక్కలు నాటినప్పటి నుండి 4 సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం ఎకరాకు రూ.4200 చొప్పున నిర్వహణ ఖర్చులు చెల్లిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులకు త్వరగా పరిష్కారించాలి

సిరిసిల్ల అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్


ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

నవతెలంగాణ - సిరిసిల : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు, ఫిర్యాదులకు సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన పరిష్కా రించాలని సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 53 ఫిర్యాదులు, వినతులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాస్‌రావు, వేములవాడ ఆర్‌డీవో పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

- పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్

నవతెలంగాణ - మానకొండూర్ : మండలంలోని చెంజర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయకంటి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. తీవ్రమైన ఎండలో కూడా ఉదయం, సాయంత్రం పనిచేయాలని ఆదేశాలు జారీ చేస్తూ రోజుకు రెండుసార్లు ఫొటోలు తీయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 3, 4 నెలలుగా ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారు. లేకుంటే ఉపాధి హామీ కూలీలను ఐక్యం చేసి జూన్ 5న కలెక్టరేట్ ముందు పెద్దఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఉపాధి హామీ కూలీలు మండుటెండలో పనిచేసిన రోజు కూలి రూ.100నుంచి 150 రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

దాచారంలో దారుణ హత్య


మృతుడు శంకర్

నవతెలంగాణ - ఇల్లంతకుంట :
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున దారుణ హత్య జరిగింది. దర్పల్లి శంకర్ (55)అనే వ్యక్తిని భార్య దర్పల్లి చంద్రకళ, కుమారుడు దర్పల్లి వంశీ కత్తితో దాడిచేసి గొంతు నులిమి హత్య చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఇల్లంతకుంట ఎస్సై రాజేష్‌కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితులను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. మృతుని సోదరి, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.. దర్పల్లి శంకర్ కొన్ని రోజుల క్రితం తన వ్యవసాయ భూమి అమ్మి తన కుమార్తె వివాహం ఈ నెల 5న చేశారు. మిగతా డబ్బులు అతని వద్దే ఉంచుకుని ఇవ్వడం లేదని, తాగుతూ డబ్బులు ఖర్చు చెస్తాడని భావించిన వారు ఆదివారం గొడవపడ్డారు. ఈ క్రమంలోనే హత్య చేసినట్టు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ముందుగా కత్తితో దాడి చేసి తరువాత గొంతు నులిమి హత్య చేసినట్టు గుర్తించారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ - వేములవాడ : వారంతా 25 ఏండ్ల క్రితం కలిసి చదువుకున్న మిత్రులు. వృత్తి, ఉద్యోగాలు, ఇతరత్రా కుటుంబ వ్యవహారాలతో ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్ లో ఉన్న శ్రీ వెంకటరమణ ఉన్నత పాఠశాలకు చెందిన 1996-97 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసుకొని అందరూ ఒక చోట చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాడు చదువు నేర్పిన గురువులు హాజరయ్యారు. ఈ క్రమంలో ముందుగా పాఠశాల వ్యవస్థాపకుడు కీ.శే చిలుముల కుమారస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు యెల్ల పోచెట్టి, పారువెళ్ల శ్రీనివాస్, శివ కుమార్, సాంబశివుడు, నరహరి శర్మ, రంగారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ - వేములవాడ రూరల్ : వేములవాడ రూరల్ మండల పరిధిలోని మల్లారం 132/33 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మల్లారం, మర్రిపల్లి,చెక్కపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు సెస్ ఏ.ఈ రితిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయం వల్ల మండల పరిధిలోని మల్లారం, హన్మాజిపేట్, బొల్లారం, లింగంపల్లి, పోచెట్టిపల్లి, నాగయపల్లి, మర్రిపల్లి, వెంకటాంపల్లి, అచ్చన్నపల్లి, బాలరాజుపల్లి, చెక్కపల్లి, ఎదురుగట్ల, నూకలమర్రి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని పేర్కొన్నారు.

దేవాదాయ శాఖ భూముల ఆక్రమిస్తే కఠిన చర్యలు

మన్నెంపల్లి గ్రామంలో దేవాలయ భూములకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు


హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న అధికారులు, సర్పంచ్

నవతెలంగాణ - తిమ్మాపూర్ : దేవాలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ అధికారి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య ఫిర్యాదు మేరకు సోమవారం దేవాదాయశాఖ అధికారులు సందర్శించారు. ఆలయ భూములు సర్వే నెంబర్ 487లో 4ఎకరాలా 1గుంట, సర్వే నెంబర్ 5లో 25గుంటలు, 213సర్వే నెంబర్ 1ఎకరం 16గుంటలు, 214 సర్వే నెంబర్‌లో 12గుంటలు, 215 సర్వే నెంబర్ 11 గుంటలు మొత్తం 6ఎకరాలా 25గుంటల భూమి ఉందని చెప్పారు. ఈ భూముల్లో హెచ్చరిక బోర్డులు పెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య, ఉపసర్పంచ్ పొన్నాల అనిల్‌గౌడ్, ఎంపిటిసి పుప్పాల కనుకయ్య, మాజీ సర్పంచ్ గడ్డం నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు శ్రీనివాస్ నాయి, పారునంది సంపత్, నార్ల అశోక్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



అధికారులతో ఫోన్లో మాట్లాడుతున్న పుట్ట శైలజ

నవతెలంగాణ- మంథని:
పంటను అ మ్ముకోవడంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుం డా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ము న్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సోమవా రం మంథని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా న్ని ఆమె సందర్శించి ధాన్యం తూకం, తరలింపును పరిశీలించారు. ధాన్యం తరలింపు విషయం, నిల్వ, రైస్‌మిల్లుల్లో దిగుమతి తదితర విషయాలపై జిల్లా సివిల్ సప్లై అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వం మంచి ఆలోచనతో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపులో జాప్యం చేయ వద్దన్నారు. వాతావరణంలో మార్పులు వస్తున్న క్రమంలో అధికారులు, మిల్లర్లు అప్రమత్తం కావాలని ఆమె సూచించారు. కేంద్రాల నుంచి లారీల్లో తరలించే ధాన్యంను ఆయా మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని, ధాన్యం దిగుమతిలో ఆలస్యం అయితే రైతులు ఇబ్బంది పడుతారనే విషయాన్ని గుర్తుంచుకోవాల న్నారు. సకాలంలో ధాన్యం తరలింపు, మిల్లర్లలో దిగుమతులు అయ్యేలా అధికారు లు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆమె వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మంథని:
మంథని మున్సిపల్ పరిధిలో మహవాది చంద్రమౌళి, కాయి త లలితమ్మ, మంథని మండ లం లక్కేపూర్ గ్రామంలో పడా ల రాజేశ్వరి, ఊరగొండ రాజ య్య, తాటికొండ లక్ష్మి, తాటి కొండ ప్రమీల ఇటీవల మృతి చెందగా మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధ ర్ బాబు వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సోమవారం ఉద యం మంథని పట్టణంలోని మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ రమ భర్త సీనియర్ కాంగ్రె స్ నాయకులు పెండ్రూ సురేష్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా శ్రీధర్ బా బు వారి ఇంటికి వెళ్లి సురేష్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. శ్రీధర్ బాబు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సెగ్గం రాజేష్, శశి భూషణ్ కాచే, అజీమ్ ఖాన్, ముస్కుల సురేందర్ రెడ్డి, మంథని సత్యం, లింగయ్య యాదవ్, నాంపల్లి రమేష్, ఫోలు శివ, బండారి ప్రసాద్, మంథని రాకేష్, పర్వతా లు యాదవ్, కుడుదుల వెంకన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలువలు కోల్పోయే విధంగా మాట్లాడుకోవడం సరైంది కాదు



సమావేశంలో మాట్లాడుతున్న సంతోష్

నవతెలంగాణ-మంథని: మాదిగ సామాజిక వర్గం అనే విషయంలో ప్రతిపక్ష, అధికార పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపించుకుని విలువలు కోల్పోయేలా మాట్లాడుకోవడం సరైంది కాదని తెలంగాణ లేబర్ పార్టీ మంథని నియోజక వర్గ ఇంచార్జి ఇరుగురాల సంతోష్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల విషయంలో ఏ పార్టీ అయితే తప్పుడు వాగ్దానాలు, మోసపూరిత మాటలు ఇచ్చి, హామీలు నెరవేర్చకుండా ఉందో ఆ పార్టీ నాయకులు ఈరోజు మంథని ప్రాంతంలో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మాదిగ సామాజిక వర్గం నుండి పోటీ చేస్తున్న తనకు వివిధ రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాల నాయకులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన విద్య



తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు

నవతెలంగాణ-మంథని: కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే మెరుగైన విద్య అందుతుందని ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు అన్నారు. సోమవారం మంథని మండలం ధర్మారం గ్రామంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో ప్రవేశం కోసం అధ్యాపకులు వి ద్యార్థులను కలిసి ప్రవేశాలు పొం దాలని సూచించారు. విశాలమైన భవనాలతో పాటు ఉచిత పుస్తకాలు, మెరుగైన సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ జూని యర్ కళాశాలను వినియోగించుకోవాలన్నారు. కార్పొరేట్ కళాశాలలో లక్షలాది రూపాయలు వెచ్చించి చదువు కొనుక్కునే బదులు స్థానికంగా ఉన్న ప్రభుత్వ సంస్థల్లో చేరితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఇంటర్ ప్రభుత్వ కళాశా లలో చదివితే ఉపకార వేతనాలతో పాటు ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి ఉన్నత చదువులకు పూర్తి స్థాయిలో ఫీ రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రావుల తిరుమల్, పనకంటి శశాంక్, మ్యాకల శ్రీదేవి, చిన్నయ్య పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్



నవతెలంగాణ-రామగిరి: రా మగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ గ్రామానికి చెందిన పీట్ల లక్ష్మి- కనకయ్యల కుమా ర్తె అమూల్య-భరత్ కుమార్ ల వివాహ వేడుకల్లో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు పాల్గొని వ ధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కళాదర్ రెడ్డి, వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, సందవెన కుమార్, వేముల రాజు, పీట్ల రవి, పిట్ల రాజయ్య, పీట్ల రాజశేఖర్, సోమరపు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రామగిరి:
రామగిరి మండలం బేగంపేటలో అనారోగ్యం తో మృతి చెందిన జెట్టవేన మల్లేష్ కుటుంబాన్ని సోమ వారం కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు తోట చం ద్రయ్య పరామర్శించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. కు టుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, సెంటనరీ కాలనీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాట సత్యం, మాజీ ఎంపీపీ నీరజ తులసీరామ్, బేగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వల శంకర్, వార్డు సభ్యులు మాదాసి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్తె చంద్రమౌళి, సందెల కుమార్, బొంతల సదానందం కెక్కర్ల శ్రీనివాస్, మాదసి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు కృషి

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

నవతెలంగాణ- పెద్దపల్లి టౌన్: జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం తన వంతు కృషి చేస్తున్నానని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యు జేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్, రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఫణి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు మారం తిరుపతి రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సాబీర్ భాష, వీరేశం, చంద్రమౌళి, ఓంకార్ గౌడ్, సబ్బు సతీష్, గోపికృష్ణ, సుమన్ పరమేష్, వినోద్, సంతోష్, ముహిద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

తరుగు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

సీపీఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్



ఆర్డీవోకి వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:
తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో ఆర్డీవోకి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం, మిల్లర్లు కలిసి రైతులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తరుగు పేరిట 8 కిలోల నుండి 10 కిలోల వరకు పెంచి రైతులను మోసం చేస్తున్న మిలర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు సిపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, కుమ్మరి నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ- గోదావరి ఖని క్రైం: నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, వ్యవసాయ అధికారి ప్రకాష్ హెచ్చరించా రు. రామగుండం మండల కేంద్రంలోని విత్తన దుకాణాల ను జిల్లా టాస్క్‌ఫోర్స్ టీమ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, వ్యవసాయ అధికారి ప్రకాష్ తనిఖీ చేశారు. డీలర్ల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్ పరిశీ లించారు. నకిలీ విత్తనాలు కానీ, నకిలీ పురుగు మందులు కానీ విక్రయించవద్దని సూచించారు. ఒకవేళ విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. అవసరమైతే పీడీ యాక్టులు కూడా ఉంటాయని హెచ్చరించారు.



తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్, వ్యవసాయ శాఖాధికారులు

1వ ఇంక్లయిన్ కార్మికులను ఔట్ మస్టర్‌పై ఇబ్బందులకు గురి చేయొద్దు

ఏఐటీయూసీ ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్



మాట్లాడుతున్న మడ్డి ఎల్లాగౌడ్

నవతెలంగాణ-గోదావరిఖని: సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికే 1వ ఇంక్లయిన్‌లో కార్మికులను ఔట్ మస్టర్‌పై అధికారులు ఇబ్బందులకు గురి చేయొద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ అన్నారు. సోమవారం జిడికే 1వ ఇంక్లయిన్‌లో కార్మికు లను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులు ఎం.ఎ.గౌస్, మానాల శ్రీనివాస్, కలవేణి రాజేష్, ఉప్పులేటి తిరుపతి తో కలిసి మాట్లాడుతూ, జిడికే 1వ ఇంక్లయిన్‌లో అధికారులు, కార్మికులను అండర్ గ్రౌండ్‌లోనే ఔట్ మస్టర్ పడిపైకి రావాలని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఔట్ మస్టర్‌పై అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ నాయకులు ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఔట్ మస్టర్‌పై కార్మికులను ఇబ్బందులకు గురి చేయవద్దని, లేనిచో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గనిపై కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణికి చెందిన నాలుగు బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటు వారికి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ, జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్జీ వన్ బ్రాంచి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు శనగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులాల్లో ఉపాధ్యాయులుగా పని చేయుటకు దరఖాస్తులు సమర్పించాలి

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్

నవ తెలంగాణ-పెద్దపల్లి:
మైనారిటీ గురుకులాల్లో ఉపాధ్యాయులుగా పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నడుస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలలో పని చేయుటకు, రీజినల్ లెవెల్ కో-ఆర్డినేటర్ బి.అంబేద్కర్ ఆదేశాల మేరకు అన్ని సబ్జెక్టులు టి.జి.టి/పి.జి.టి/జె.ఎల్ స్టాఫ్ కొరకు మహిళ, పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల విషయ పరి జ్ఞానం, బోధన నైపుణ్యం, అనుభవం, ఆంగ్ల భాష పరిజ్ఞానవం, డెమో ఆధారంగా మెరిట్ లిస్టు తయారు చేసి భవిష్యత్తులో ఏర్పడే ఖాళీల్లో ఔట్ సోర్సింగ్ విధానం లో అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖా స్తులను ఏదైనా మైనారిటీ పాఠశాల, కళాశాలలో గానీ, వారధి సొసైటీ, రీజినల్ లెవెల్ కో-ఆర్డినేటర్, కరీంనగర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం, పెద్దపల్లి లో గాని వారం రోజుల్లోగా సమర్పించాలని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



దుబ్బపల్లి ఉచిత క్యాంపులో పాల్గొన్న సర్పంచ్ నరేష్ రావు

నవతెలంగాణ-మంథని: పర్యావరణ పరిరక్షణ శిక్షణ-పరిశోధన సంస్థ సహకారం, గద్దలపల్లి ప్రా థమిక వైద్యశాల ఆధ్వర్యం లో సోమవారం మంథని మండలం దుబ్బపల్లిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దుబ్బపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వ హించిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి నరేష్ రావు ప్రారం భించారు. ఈ వైద్య శిబిరానికి దుబ్బపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి రావడంతో ప్రభుత్వ వైద్య సిబ్బందితో పాటు సింగరేణి సంస్థ వైద్యబృందం రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ నరేష్ రావుతో పాటు డాక్టర్లు శంకర దేవి, సృజన్, కిరణ్ కుమార్, ఎన్సిడి సూపర్వైజర్ ఉమాదేవి, వైద్య సిబ్బంది నీరజ్, వైష్ణవి, పద్మ, స్వరూప, ఆశ వర్కర్లు పద్మ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం

బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:

రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం అయ్యిందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేషంలో మాట్లాడు తూ, 50 రోజులుగా కొనుగోలు సెంటర్లలో దాన్యం నిల్వలు ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయకుండా, రైతులను ఇబ్బం దులకు గురిచేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ధాన్యం తరలించే లారీలను కూడా సమకూర్చలేక ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులెత్తేశాడని ఎద్దేవా చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇస్తానని ప్రకటించిన రూ.280 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి, రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

రైతులకు ఎఫ్‌సీఐ శుభవార్త

ఈ సీజన్లో రూ.6 లక్షల 80 వేల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కొనుగోలు చేస్తామని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించినట్లు గుజ్జుల తెలిపారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయం రైతులకు వరమన్న ఆయన, సీజనుకు ముందే నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నేడు పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న కిసాన్ మహాధర్నా ఆందోళనకు రైతులు, ప్రజలు, యువత, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మీసా అర్జున్ రావు, రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి, సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్, పిన్నింటి రాజు, పర్స సమ్మయ్య, పెండ్యాల రమేష్, ఆది కేశవరావు, పుట్ట రవి, పెండ్యాల కుమార్, ఎండి ఫహీం, సంపత్ రెడ్డి, గోగూరి రవీందర్ రెడ్డి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



బియ్యం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నవ తెలంగాణ-రామగిరి:
బీజేపీ మంథని నియోజక వర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రామగిరి మం డలం కల్వచర్ల గ్రామంలోని గొల్లపల్లిలో ఇటీవల మృతి చెందిన మద్దూరి లింగయ్య కుటుంబాన్ని పలువురు బీజే పీ నాయకులు పరామర్శించారు. వారికి 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సా యం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రామగిరి మండల ఇంచార్జి మోలు మూరి శ్రీనివాస్, మంథని నియోజకవర్గం బీజేపీ ఐటీ అండ్ సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్ తొట్ల రాజు, మండల యువ నాయకులు కుంట చెక్రి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు బస్ పాస్‌ల పంపిణీ



బస్‌పాసులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు

నవతెలంగాణ-రామగిరి: మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణ లో సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో వికలాంగులకు ఆర్టీసీ ఉచిత బస్ పాసులను పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ నిర్ణయంతో వికలాంగులందరికీ లబ్ది జరిగిందని, రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 43 మందికి బస్ పాసులు మంజూరయ్యాయని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో బస్ పాస్ కో ఆర్డినేటర్ బొబ్బిలి రాజేష్, కార్యదర్శి పెండ్లి రమ్య, కొప్పుల రవీందర్ రావు, బోగే సతీష్, కొండు అంజయ్య, బాద్రపు కిష్టయ్య, మండలి శంకర్, ధర్మల సాయిచరణ్, పూజారి సౌమిత్రి రామకృష్ణమాచార్యులు, లబ్దిదారులు మొండయ్య, గుల్ల రమేష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

పెద్దపల్లి ఆర్డీవో వెంకట మాధవరావు

నవతెలంగాణ -పెద్దపల్లి: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్క రించాలని పెద్దపల్లి ఆర్డీవో వెంకట మాధవ రావు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో వెంకట మాధవ రావు, మంథని ఆర్డీవో వీర బ్రహ్మాచారితో కలిసి ప్రజల సమస్యలను తెలుసుకొని అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆర్డీవో వెంకట మాధవ రావు మాట్లాడుతూ ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 66 దరఖాస్తులు రాగా, రెవెన్యూ సంబంధిత దరఖాస్తులు 49, ఇతర శాఖలకు చెందినవి 17 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

విలేకరి కుటుంబానికి అండగా నిలిచిన టీడబ్ల్యూజేఎఫ్



విలేకరి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

నవతెలంగాణ-ఓదెల: మండ లంలోని కొలనూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సామ లింగమూర్తి ఇటీవల గుండె పోటుతో మరణించాడు. ఆయన కుటుంబానికి సోమవా రం తెలంగాణ వర్కింగ్ జర్నలి స్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లింగమూర్తి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్, రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పని సుదర్శన్, ఉపాధ్యక్షులు మారం తిరుపతి రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సాబీర్ భాష, వీరేశం, సబ్బు సతీష్, గోపికృష్ణ , సుమన్ పరమేష్, వినోద్, సంతోష్, ముహిద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన ఆలోచన మహా గొప్పది

జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న పుట్ట మధు

నవతెలంగాణ-మంథని: అన్నదానం చేయాలనే ఆలోచన రావడం మహా గొప్ప విషయమని, సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. కొ మురవెల్లిలో శ్రీ మల్లికార్జు న స్వామి మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర భవన నిర్మాణం కోసం ఈ నెల 31న చేపట్టే భూమిపూజ వాల్ పోస్టర్‌ను సోమవారం మంథనిలోని రాజగృహాలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్నూరు కాపుల ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి మున్నూరు కాపు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల కిరణ్, శంకర్ లాల్, కాయి త సమ్మయ్య, ఆరేపల్లి కుమార్, బండారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సేవా దళం జిల్లా ఉపాధ్యక్షులుగా బింగి రాజు



నియామక ప్రతం అందజేస్తున్న కేసీఆర్ సేవా దళం నాయకులు

నవతెలంగాణ- పెద్దపల్లి టౌన్: కేసీఆర్ సేవా దళం వ్యవస్థాపకులు మొ హమ్మద్ అమీర్, తె లంగాణ రాష్ట్ర ఉపా ధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ ఆదేశాల మేర కు పెద్దపల్లి జిల్లా కేసీఆర్ సేవా దళం ఉపాధ్యక్షులుగా బింగి రాజుని నియమిం చినట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు తెలిపారు. తన నియామ కానికి సహక రించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవా దళం జిల్లా నాయకులు జెట్టి సతీష్, వేల్పుల గట్ట య్య, బోల్లం అంతయ్య, బొద్దుల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.